

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
1
16 పేజీలు , బుధవారం | నవంబర్ 29, 2023 | www.navatelangana.com

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి



వివరాలు 9లో

ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి



వివరాలు 14లో

తప్పుచేస్తే పోలీస్ అయినా జాంతానై

- ప్రశాంతవాతావరణంలో పోలింగ్‌ను పూర్తి చేస్తాం
- పాతనేరస్తులు, రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా
- పదిరోజుల్లో ఏడువేల డ్రంకెన్ డ్రైవ్ కేసులు
- ఓటేసేందుకు వాహనంపై వచ్చేవారు హెల్మెట్, వాహన పత్రాలు, లైసెన్స్ తప్పని సరి

4 లో...

ప్రచారం సమాప్తం..

- మూగబోయిన మైకులు, డప్పు చప్పులు
- అమల్లోకి ఎన్నికల ఆంక్షలు
- 30న పోలింగ్..డిసెంబర్ 3న కౌంటింగ్

ఎన్నికల ప్రచారం సమాప్తం. గడిచిన మూడు నెలలుగా గ్రేటర్ పరిధిలోని 24 నియోజకవర్గాల్లో ప్రతి బస్తీ, కాలనీలలో అన్ని పార్టీలు వివిధ రూపాల్లో తమ ఎన్నికల ప్రచారంతో హోరెత్తించాయి. మైకులు సందడి, డప్పు చప్పులు, ప్రచార రథాలు, కళాకారుల ఆట పాటలతో ఆయా పార్టీల అభ్యర్థులు గెలుపు లక్ష్యంగా ప్రచారం నిర్వహించారు. మంగళవారం సాయంత్రం 5గంటల నుంచి ఎన్నికల ఆంక్షలు అమలులోకి వచ్చాయి. దీంతో నగర వీధులు ఒక్కసారిగా మూగబోయాయి.

- నవతెలంగాణ-సిటీబ్యూరో



13లో...

ఒక్క అవకాశం ఇవ్వండి..అభివృద్ధి చేస్తా



- నా కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు
- ప్రతి ఒక్కరినీ కడుపులో పెట్టుకుని చూసుకుంటా
- బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి
- ఉప్పల్ నియోజకవర్గంలో భారీ ఎత్తున బైక్‌ర్యాలీ

7లో...

'కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తాము అధికారంలోకి వస్తే లంబాడీల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఫిబ్రవరి 15న అధికారికంగా సెలవు దినం ఇస్తామని సీఎం కేసీఆర్ ఆందోల్ ఎన్నికల ప్రచార సభలో ప్రకటించిన నేపథ్యంలో కేసీఆర్‌కు రాష్ట్రంలో ఉన్న యావత్ గిరిజనుల పక్షాన, సేవాలాల్ సేన రాష్ట్ర కమిటి పక్షాన కృతజ్ఞతలు తెలుపుతు న్నామని సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆంగోతు రాంబాయి నాయక్ పేర్కొన్నారు. గతంలో గిరిజనులకు ఇచ్చిన హామీలను సీఎం కేసీఆర్ నేరవేర్చరని గుర్తు చేశారు. రాంబాబు నాయక్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని గత నెలలో సేవాలాల్ సేన విడుదల చేసిన గిరిజన డిక్లరేషన్‌ను అన్ని రాజకీయ పార్టీలకు తమ తమ మేనిఫేస్టోలో చేర్చి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వాటిని పరిష్కరించాలని కోరినట్లు ఆయ న తెలిపారు. ఈ సమావేశంలో సేవాలాల్ సేన వర్కింగ్ ప్రెసిడెంట్ రఘు రామ్ రాథోడ్, శివ నాయక్, ఉపాధ్య క్షులు రేఖ్య నాయక్, డి.పరుశరామ్ నాయక్, జిల్లా అధ్య క్షులు ఎల్.మోహన్ నాయక్, గ్రేటర్ అధ్యక్షులు కళ్యాణ్ నాయక్, నాయకులు రఘుపతి నాయక్, రవితేజ నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

- తన తండ్రి పీజేఆర్ లాగా స్థానిక అందుబాటులో ఉండి సేవ చేస్తా
- ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పి.విజయరెడ్డి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఎల్లవేళలా ఖైరతాబాద్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి తన తండ్రి పీజేఆర్ లాగా సేవ చేస్తానని ఖైరతాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పి. విజయరెడ్డి స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. మంగళవారం హిమాయత్‌నగర్ డివిజన్, నారాయణగూడలోని మేల్కోటే పార్కు నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ ఆరు డివిజన్లు కలుపుతూ వేలాది మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పెద్ద ఎత్తున ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా పి.విజయరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం జీవో నెంబర్ 59ని ప్రభుత్వ పెద్దల స్వార్థానికి వాడుకుంటున్నారని, పేదల ఇండ్లు నేటి వరకు రెగ్యూలరైజ్ చేయలేదని ఆరోపించారు. ఎమ్మెస్ మక్తలోని ఇండ్లు తొలగించడానికి వస్తే బుల్డోజర్లకు అడ్డంగా పడుకుని ఇండ్లను కాపాడిన మహా నాయకుడు పి.జనార్థన్ రెడ్డి అని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ఎమ్మెస్ మక్తలో ఉన్న రెగ్యూలరైజేషన్‌తో పాటు సీవరేజీ సమస్య, వర్షపు నీటి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. 59 జీవోను ప్రభుత్వ పెద్దలు, మేయర్ కుటుంబంతో పాటు బీఆర్ఎస్ నాయకులు పేద వారి స్థలాలను తక్కువ ధరలకు రెగ్యూల రైజ్ చేసుకుంటున్నారని పేదలకు మాత్రం లక్షల రూపాయలు కట్టాలని నోటీసులు పంపిస్తున్నా రని ఆరోపించారు. ఎల్లవేళలా మీకు అందు బాటులో ఉండే నాయకులు కావాలా లేక ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చి పోయే నాయక ులు కావాలా ఆలోచించాలని ఆమె కోరారు. ఏఐ సీసీనేత, పార్లమెంటు సభ్యురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం విడుదల చేసిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు కచ్చితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. 30న జరిగే పోలింగ్‌లో నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని, చేతి గుర్తుకు తమ ఓటు వేసి భారీ మెజార్టీతో తనను గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గం మాజీ కార్పొరేటర్లు, పలు డివిజన్ల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యుఐ నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బస్తీ వాసులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

'ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన బీసీని సీఎం చేయాలి'

- బీసీ సీఎం అయితే ఆత్మగౌరవం, నిర్ణయాధికారం పెరుగుతుంది
- బీసీ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించి బీసీల ఐక్యత చాటాలి
- బీసీ ముఖ్యమంత్రి సాధన సమితి చైర్మన్, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చిన బీసీని ముఖ్యమంత్రి చేయాలని బీసీ ముఖ్యమంత్రి సాధన సమితి చైర్మన్, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ కోరారు.మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలంతా రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. బీసీలంతా ఏకమై పార్టీలకు అతీతంగా బీసీ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించి బీసీల సమైక్యతను చాటాలని పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ళు గడిచిన నేటికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో బీసీలు ముఖ్యమంత్రి కాలేకపోయారని, తెలుగు రాష్ట్రాల్లోని బీసీలంతా సంఘటితంగా లేకపోవడం వల్లే జనాభాలో 5 శాతం కూడా లేని రెడ్లు, వెలమలు ముఖ్యమంత్రి పదవులను అధిష్టిస్తున్నారన్నారు. బీసీ సీఎంను ప్రకటించిన బీజేపీ పార్టీ నిర్ణ యాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. తెలంగా ణ రాష్ట్రానికి బీసీలు సీఎంగా అర్హులు కాదా అని ఆయన ప్రశ్నించారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బీసీ సీఎంను ఎందుకు ప్రకటించలేదని బీసీలు ఓట్లు వేయకపోతే మీ పార్టీలు ఎలా అధికారంలోకి వస్తాయని ప్రశ్నించారు. బీఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఇప్పటికైనా బీసీ అభ్యర్థిని సీఎంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.బీసీ అభ్యర్థులను గెలిపించాలని మేధావులు, బీసీ యువతను కోరారు.మొదట బీసీలకు అవకాశం ఇస్తే దళితులకు అవకాశాలు వస్తాయన్నారు. ఒక బీసీ ముఖ్యమంత్రిగా పాలన చేస్తే బీసీల ఆత్మగౌరవం, నిర్ణయాధి కారం పెరుగుతుం దన్నారు. బీసీలు చైతన్యం కావాలని, పూలే, అంబేద్కర్ భావజాలాన్ని తీసుకురావడం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఆల్ ఇండియా అడ్వకేట్స్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఓం ప్రకాష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి గోపి రవి, కార్యదర్శి సుదర్శన్ నేత, సుప్రీంకోర్టు న్యాయవాది సురేందర్, న్యాయవాదులు వినోద్ కుమార్, హనుమంత రావు, లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ అధ్య క్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్ హర్షణీయం'

కాంగ్రెస్‌కు మద్దతు తెలుపుతూ ప్రచారం నిర్వహించిన తెలంగాణ వికలాంగుల జేఏసీ





నవతెలంగాణ-హిమాయత్ నగర్

దివ్యాంగులకు డిసెంబర్ మాసం నుంచి వచ్చే కాంగ్రెస్ పార్టీ తమ మ్యానిఫెస్టోలో రూ.6 వేల పెన్షన్ చెల్లిస్తామని హామీ ఇవ్వడం పట్ల తెలంగాణ వికలాంగుల జేఏసీ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు మంగళవారం చివరి రోజైనా ఎన్నికల ప్రచారంలో నగరంలోని పలు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారంలో వికలాంగుల జేఏసీ నాయకులు పాల్గొని, కాంగ్రెస్ మ్యానిఫెస్టో కరపత్రాలను ఓటర్లకు పంచారు. ఈ సందర్భంగా తెలంగాణ వికలాంగుల జేఏసీ కన్వీనర్ నారా నాగేశ్వరరావు మాట్లాడుతూ వికలాంగుల చట్టం-2016ను పటిష్టంగా అమలు చేస్తామని, రాష్ట్రమంతటా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తామని, వికలాంగుల హక్కుల చట్టం అమ లు, అంతే కాకుండా రేషన్ షాపులలో సన్నబియ్యం ఉచితంగా పంపిణీ, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తామని, అన్ని ఉద్యోగాల్లో క్యాలెండర్ పద్ధతిలో భర్తీ చేస్తామని తదితర ఎన్నో సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొనడం జరిగిందని చెప్పారు. వికలాంగుల అబి వృద్ధి, సంక్షేమం, ఆత్మగౌరవం, సాధికారత కోసం అభయ హస్తం అందిస్తున్న కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో తమ జేఏసీ సంపూర్ణంగా మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో 21 రకాల వికలాంగులు 20 లక్షల మంది ఉన్నారని, కుటుంబ సభ్యులతో కలుపుకుంటే 30 లక్షల మంది ఉన్నారని, వీరి ఓట్లు కాంగ్రెస్ పార్టీకే దక్కుతాయన్నారు.గతంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో అనేక అంశాలను పొందుపరిచినప్పటికీ ఒక హామీ కూడా అమలు చేయకపోగా వికలాంగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతిసిందని ఆరోపిం చారు. ఈ ఎన్నికల్లో వికలాంగ సోదర, సోదరిమణులు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి తెలంగాణ ఇచ్చిన ఏఐసీసీ అగ్రనేత సోనియమ్మ రుణం తీర్చుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ మహిళా విభాగం అధ్యక్షురాలు భారతి, నాయకులు పాల్గొన్నారు.

ముఠా జై సింహ నాయకత్వంలో బీఆర్ఎస్ పటిష్టంగా ఉంది



నవతెలంగాణ-ముషీరాబాద్

యువ నాయకులు ముఠా జై సింహ నాయకత్వంలో బీఆర్ ఎస్ పార్టీ పటిష్టంగా ఉందని యువ నాయకులు సాయి అవినాష్ అన్నారు. ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా మంగళవారం ముషీరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భారీ స్థాయిలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో పాల్గొన్న ముఠా జైసింహకు భారీ పూలమాలతో సన్మానించి ఘన స్వాగతం పలికారు. యువ నాయకులు సాయి అవినాష్ మాట్లాడుతూ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ముఠాగోపాల్ గెలుపుకు ముఠా జై సింహ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క కార్యకర్త సమిష్టిగా కృషి చేస్తున్నారన్నారు. అత్యధిక మెజారిటీతో నియోజ కవర్గంలో గెలుపొంది తీరుతామని తెలిపారు. ఈ బైక్ ర్యాలీలో నాయకులు వెంకటరమణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

30వ తేదీ వరకు మద్యం షాపులు బంద్..



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

ఎన్నికల నేపథ్యంలో అవాంఛ నీయ సంఘ టనలు జరగకుండా నవంబర్ 30 వరకు మద్యం షాపులు తెరవకూడదని సికింద్రాబాద్ యూనిట్స్ ఎక్సైజ్ సూపరిం డెంట్ పవన్ కుమార్ తెలిపారు. మంగళవారం నారాయణ గూడ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ కె.గీతతో కలిసి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా హిమా యత్‌నగర్ వై జంక్షన్‌లో ఉన్న అమెజాన్ లిక్కర్ షాపును దగ్గరుండి మూసి వేయించారు. అంతేకాకుండా బెల్టు షాప ులను అక్రమంగా నడిపిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరిం చారు. అనంతరం స్టేషన్ పరిధిలో ఉన్న వైన్ షాపులన్నింటిని సిబ్బందితో కలిసి తనిఖీ చేశా రు. అధికారులు ఎన్నికల అయ్యేంతవరకు తమ పరిధిలోని వైన్ షాపులు, బెల్టు షాపు నిర్వాహకులను పరిశీలిస్తూ ఉండాలని విజ్ఞప్తి చేశారు. షాపు బందు చేసి, రహస్యంగా మందు అమ్మితే వారి లైసెన్స్ రద్దు చేయబడుతుందని సూపరిండెంట్ ప్రకటించారు. ఈ కార్యక్రమం లో ఏఈఎస్ శ్రీనివాస్,సి ఐ డి టి ఎఫ్ శివజ్యోతి ,ఎస్సైలు ఖాజా మొయినుద్దీన్,శివప్రసాద్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు



కాలేరు వెంకటేశ్‌కు మద్దతుగా భారీ ర్యాలీ నిర్వహించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబోలు నరసింహారెడ్డి, మోర శ్రీరాములు ముదిరాజ్, మహేందర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.
నవ తెలంగాణ-అంబర్‌పేట

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

బుధవారం | నవంబర్ 29, 2023 | www.navatelangana.com

హైదరాబాద్ ఫుడ్ బ్లాగర్స్ షురూ..

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఐదు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న హైదరబాద్ ఫుడ్ ఇన్‌స్టామీట్‌లో భాగంగా 6.0 ప్రదర్శన హైటెక్ సిటీ ప్రాంతంలోని నాలెడ్జ్ సిటీ, రాస్తా లాంజ్‌లో పలువురు ఫుడ్ బ్లాగర్స్ పాల్గొనీ ఫ్రీడమ్ హెల్తీ ఆయిల్ తమ సహకారంతో షురూ చేశా రు. హైదరాబాద్ ఫుడ్ డైరీస్‌కు చెందిన ప్రముఖ ఫుడ్ బ్లాగర్ మహ్మద్ జుబైర్ అలీ ఫుడ్ బ్లాగర్స్ లో మరింత ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. కొత్త సంస్కృతులను, మారుతున్న ధోరణుల సవాల్‌లను ఎదుర్కొంటూ ముందుకు సాగేలా వారిలో అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఫుడ్ బ్లాగర్ కాలేరని నాణ్యమైన సమాచారం కోసం అందుకు కావాల్సిన సరైన ఆహార సమాచార కంటెంట్‌ని ఎంపిక చేసుకునే విధానాలపై బ్లాగర్స్‌కి పలు అంశాలపై మెలకు వల



ను అందించారు. హైదరబాదీ ఫుడ్ ఇండస్ట్రీ ఎదగడమే కాకుండా ప్రజలకు మంచి ఆరోగ్యాన్ని అందించిన వారమవుతామని ప్రముఖ ఫుడ్ బ్లాగర్ మహ్మద్ జుబైర్ అలీ అన్నారు. హైదరబాద్ ఆహార ప్రియులకు అందించవచ్చునీ ఇదే రీతిలో భవిష్యత్తులో హైదరాబాద్ ఓ పెద్ద ఫుడ్ హబ్‌గా మారబోతుం దని మహ్మద్ జుబైర్ అలీ తన అభిప్రాయాన్ని తెలిపారు.

ఈవీఎంల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

డిప్యూటీ డీఈవో, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈవీఎంల పంపిణీ కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను హైదరాబాద్ జిల్లా ఉప ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. మంగళవారం గోషామహల్, నాంపల్లి, కార్వాన్ నియోజకవర్గాలకు చెందిన డీఆర్సీ కేంద్రాలను సందర్శించి అక్కడ జరుగుతున్న ఈవీఎంలు పంపిణీ కార్యక్రమంతో పాటు ఎన్నికల అధికారులకు చేయాల్సిన భోజన ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిటర్నింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతూ ఈవీఎంల పంపిణీకి సంబంధించిన షేడ్స్, కౌంటర్లు, భోజనం తయారి, పంపిణీ చేయటానికి కౌంటర్లు ఎక్కువగా ఏర్పాటు చేసి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఆహారం శుభ్రంగా తయారు చేసి సమయా నికి అందించాలని, ఎలాంటి ఆలస్యం జరగకుండా చూడా లని సూచించారు. షేడ్స్, కౌంటర్లు ఏర్పాటులో ఏమైనా పనులు మిగిలి ఉంటే త్వరగా పూర్తిచేసి సిద్ధంగా ఉంచాల న్నారు. నేడు జరగనున్న ఈవీఎంల పంపి ణీ చాలా జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. పోలింగ్ అధికారు లను ఎక్కువసేపు వేచి ఉండకుండా ఎక్కువ కౌంటర్లు ఏర్పా టు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రిట ర్నింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, సహాయ రిట ర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే బీఆర్ఎస్ లక్ష్యం

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం రాత్రి సనత్ నగర్‌లోని అశోక కాలనీలో ముస్లీం మైనారిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏనాడు అభివృద్ధి, ప్రజా సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. ఇప్పుడు ఎన్నికలు రాగానే ప్రజల వద్దకు వచ్చి ఓట్లు అడుగుతున్నారని, ఏం చేశారని ఓట్లు వేయాలో చెప్పాలని ప్రశ్నించారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ది పొందాలని బీజేపీ చూస్తుంద న్నారు. 2 సీట్లు గెలవని బీజేపీ, బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కుల, మతాలకు అతీతంగా తమ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. నియోజక వర్గ ప్రజలు అభివృద్ధి జరగాలని కోరుకుంటున్నారని, తన గెలుపు ఖాయమని, కానీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో హజ్ కమిటీ చైర్మన్ సలీం,వక్ఫ్ బోర్డ్ చైర్మన్ మసి ఉల్లా ఖాన్, కార్పొరేటర్ కొలను లక్ష్మీ బాల్ రెడ్డి, నాయకులు ఖలీల్, నోమాన్,ఇబ్రహీం, అంజద్, జమీర్, పాజిల్, కరీం లాలా, అఫ్జల్, ఏఐఎం నాయకులు షౌకత్, షకీల్, పరీద్ తదితరులు పాల్గొన్నారు.



భారీ మెజార్టీతో మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధిస్తా

భారీ మెజార్టీతో మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధిస్తానని సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ముషీరాబాద్, కృష్ణా నగర్ కాలనీ, గాంధీ నగర్ పోలీస్ స్టేషన్, జబ్బార్ కాంప్లెక్స్, సిటీ లైట్ హోటల్, మొండా మార్కెట్, మహంకాళి టెంపుల్, మినిష్టర్ రోడ్, రసూల్ పురా, పాటిగడ్డ, ప్రకాష్ నగర్, బేగంపేట, గ్రీన్ పార్క్ హోటల్, కనకదుర్గమ్మ టెంపుల్, సత్యం థియేటర్, ఎస్ఆర్ నగర్ కమ్యూనిటీ హాల్, బల్కంపేట టెంపుల్, ఫతే నగర్ ఫ్లై ఓవర్, సనత్ నగర్ బస్టాప్, జెక్ కాలనీ వరకు ర్యాలీ కొనసాగింది.

సికింద్రాబాద్ అభివృద్ధి కోసం కాంగ్రెస్‌ను గెలిపించండి..

చివరి రోజు జోరుగా ఆదం సంతోష్ కుమార్ పాదయాత్ర



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ మంగళవారం చివరి రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని చిలకగూడా, సీతాఫల్‌మండి, వారసిగూడ, కౌసర్ మసీదు, అంబర్ నగర్, సంజీవ్‌పురం, అశోక్ నగర్, ప్రాంతాల్లో స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో కలసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి డబ్బులు పంపిణీ చేసి గెలిచేందుకు ఓటర్లను ఆర్థిక, మద్యంతో ప్రలోభాలకు గురి చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీలు పేదల యొక్క అభివృద్ధికి సోపనలు అన్నారు. సికింద్రాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి లేకుండా కుటుంబపాలనలో నిర్వీర్యం చేసి కనీసం స్థానిక కార్పోరేటర్ కు హక్కులు కూడా లేవని ఎద్దేవా చేశారు. సమస్యలు పరిష్కరించకుండా మళ్ళీ ఓటు వేయాలని అడగటం సిగ్గుచేటన్నారు. ఆలోచించి స్థానికుడైన తనకు ఓటు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు మాజీ కార్పోరేటర్ అదం ఉమాదేవి, అనిల్ కుమార్, జయరాజ్, షకీల్ ఖాన్, కొండల్ వెంజటేశ్వర్ రావు, వహిద్,కంపెల్లి.శ్రీనివాస్, శిల్ప చారీ,కాంగ్రెస్, టిడిపి, టీఎస్ జేఏసీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలోచించి ఓటేయ్యండి

అందుబాటులో ఉండడమే కాకుండా అభివృద్ధికి సికింద్రాబాద్‌ను చిరునామాగా మార్చాం

ఓటర్లకు పద్మారావు గౌడ్ పిలుపు



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా మార్చి, ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించడంతో పాటు వారి అవసరాలను నిరంతరం తీర్చుతున్నామని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం వివిధ ప్రాంతాల్లో కార్పొరేటర్లు, నేతల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీలు నిర్వహించారు. డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, రాసూరి సునీత రమేష్, లింగాని ప్రసన్న లక్ష్మి, యువ నేతలు కిషోర్ కుమార్, కిరణ్ కుమార్, రామేశ్వర్ గౌడ్, త్రినేత్ర గౌడ్, సీనియర్ నేతలు మోతే శోభన్ రెడ్డి, కరాటే రాజు, కంది నారాయణలతో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఈ ర్యాలీల్లో పాల్గొన్నారు. తొలుత సీతాఫలమండీ నుంచి బైక్ ర్యాలీని పద్మారావు గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూఎన్నో పనులను కేవలం గడచిన పదేళ్ళ వ్యవధిలోనే చేపట్టా మని తెలిపారు. సీఎం కేసీఆర్, మున్సిపల్ మంత్రి, బీ ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రోత్సాహంతో అన్ని రంగాల్లో అభివృద్ధిలో సికింద్రాబాద్ నియోజకవ ర్గాన్ని ప్రథమ స్థానంలో నిలుపుతున్నామని తెలిపారు. 50 సంవత్సరాలుగా కేవలం కాగితాలకే పరిమితమై, నాయకుల వాగ్దానలకే మితంగా నిలిచిన తుకారాం గేటు ఆర్‌యుబి, నిర్మాణం పనులు దాదాపు రూ.72 కోట్ల నిధులను వినియోగించి నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. సీఎం కెసిఆర్ నుంచి రూ.30 కోట్ల ప్రత్యేక నిధులతో సీతాఫల మండీలో ప్రభుత్వ ప్రైమరీ, హై స్కూల్, జూనియర్, డిగ్రీ కాలేజీ కొత్త భవనాలను నిర్మించే పనులు చురుకు గా సాగుతున్నాయని, సికింద్రాబాద్‌లో జూనియర్, డిగ్రీ కాలేజీలు లేని లోటును తీర్చి, 50 ఏళ్ళ స్థానికుల కలను నేరవేర్చడంతో పాటు కొత్త భవనాల నిర్మాణం పనులు కూడా చేపట్టడం విశేషమని తెలిపారు. పేద, మధ్య తరగతుల వారికి సీతాఫలమండీ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ ఉపయోగపడుతోందని, లాలాపేట, అడ్డగుట్టలో మరో రెండు ఫంక్షన్ హాల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. లాలపేట్ వద్ద రూ.4 కోట్లతో కొత్త కల్వర్టు, ఫ్లైడే మార్కెట్, మహమ్మద్ గుడా, ఎల్ నారాయణ నగర్ ప్రాంతాల్లో రూ.2.5 కోట్ల ఖర్చుతో కల్వర్టులు నిర్మించామని, తద్వారా భారీ వర్షాలు కురిసిన సందర్భాల్లో కూడా ఏ ఇబ్బందులు ఎదురుకాకుండా ఏర్పాట్లు జరిపామని తెలిపారు. ఆలుడ్డబావి వద్ద ఎఫ్ఓబీ ఏర్పాటు ప్రతిపాదించామని పద్మారావు గౌడ్ వివరించారు. పార్కుల అభివృద్ధి, క్రీడా పరికరాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని, ఐదు రూపాయల అన్నపూర్ణ భోజనం కేంద్రాలు చిలకలగూడ, బౌధనగర్, మనికేశ్వరి నగర్, అడ్డగుట్టలో ప్రారంభించామని, సికింద్రాబాద్ కు నేరుగా కృష్ణా జలాల తరలింపు ప్రాజెక్ట్, ఇన్ లేట్ /ఔట్ లెట్ లతో కలిపి రూ. 6 కోట్లతో శాంతి తార్నాక రిజర్వాయర్ (9.27 కోట్లు), మారేడ్ పల్లి రిజర్వాయర్ (12 కోట్లు (ప్రాజెక్టులు పూర్తయి అందుబాటులోకి వచ్చాయి) దశాబ్దాలుగా మంచి నీటి ఎద్దడి, సివరేజ్ సమస్యలను ఎదుర్కొన్న సికింద్రాబాద్ ప్రజలకు ఆయా సమస్యల నుంచి శాశ్వత విముక్తిని కల్పించామని తెలిపారు. రికార్డు సంఖ్యలో 190 పవర్ బోరింగ్‌లు ఏర్పాటు చేశామని, ప్రస్తుతం 21 వేల మందికి ఆసరా పెన్షన్లు అందిస్తున్నామని, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా లబ్దిదారుల ఇళ్ళ వద్దే అందిస్తున్నామని తెలిపారు. రైల్వే ఆసుపత్రిలో కరోనా వైద్య సేవలు, వ్యాక్సిన కేంద్రం ఏర్పాటుకు అప్పటి వైద్య శాఖా మంత్రిని, అధికారులను సంప్రదించి లాలాగూడ రైల్వే ఆసుపత్రిలో సైతం ఈ సదుపాయాలు కల్పించామని, ప్రయోజనం పొందారని తెలిపారు. తమకు మద్దతు తెలిపి ఇప్పటికే ప్రారంభించిన అభివృద్ధి పనులు కొనసాగేందుకు సహకరించాలని కోరారు. బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో ప్రజలకు ఉపకరించనుందని, ప్రధానంగా ఆసరా పింఛన్ల మొత్తాల పెంపు, వంట గ్యాస్ సిలిండర్ ధరల తగ్గింపు, మహిళకు ఆర్థిక సదుపాయం వంటి అంశాల వల్ల అందరికీ మేలు కలుగుతుందని పేర్కొన్నారు.

4

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

బుధవారం | నవంబర్ 29, 2023 | www.navatelangana.com

ఆలోచించి ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి



నవతెలంగాణ-ముషీరాబాద్

దేశంలోని జాతీయ పార్టీల ప్రభుత్వాల పరిపాలన ప్రజా సంక్షేమం పథకాల అమలు కంటే రాష్ట్రీయ పార్టీ ప్రభుత్వాల ప్రజా సంక్షేమ పథకాల అమలులో నూతన ఒరవడిని కొనసాగిస్తున్నదని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులి గారి గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. రాష్ట్రీయ పార్టీ ప్రభుత్వాలు తీసుకునే సంక్షేమ పథకాల అమలు చేసే నిర్ణయాలు తీసుకునే విధంగా జాతీయ కేంద్ర పార్టీ ప్రభుత్వాల వాగ్దాన నిర్ణయాల అమలుకు వెసులుబాటు ఉండదని తెలిపారు. అందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అమలు చేసిన సంక్షేమ పథకాలకు వచ్చిన జాతీయ అవార్డులే నిదర్శమన్నారు. ఆత్మ గౌరవంతో కూడిన అస్తిత్వం, ప్రజాస్వామ్యం కోణంలో తెలం గాణ రాష్ట్రంలో అమలు జరిగిన సంక్షేమ పథకాల ఫలితా లను ఈ పదేళ్ళ పాలన మూల్యాంకనం చేసుకొని, రాష్ట్రం లోని న్యాయవాదులు, మేధావులు బాధ్యత గల పౌరులు మరోసారి బీఆర్ఎస్ పార్టీని బలపర్చాల్సిన అవసరముంద న్నారు. విమర్శించే ప్రతి ఒక్కరు జాతి ద్రోహి కాదు, భజన చేసే ప్రతి ఒక్కరు జాతి ప్రేమికుడు కాదని తెలిపారు. ప్రజాస్వామ్యంలో పాలన పంత విశేషమో విమర్శ కూడ అంతే! సహేతుకంగా ఆలోచించి సరైన నిర్ణయంతో ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.

తప్పుచేస్తే పోలీస్ అయినా జాంతానై

- ప్రశాంత వాతావరణంలో పోలింగ్‌ను పూర్తి చేస్తాం
- పాతనేరస్తులు, రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా
- పదిరోజుల్లో ఏడువేల డ్రంకెన్ డ్రైవ్ కేసులు
- ఓటేసేందుకు వాహనంపై వచ్చేవారు హెల్మెట్, వాహన పత్రాలు, లైసెన్స్ తప్పని సరి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రశాంతవాతావరణంలో పోలింగ్ ప్రక్రియను పూర్తి చేస్తామని హైదరాబాద్ సీపీ సందీప్ శాండిల్య తెలిపారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. పోలింగ్ ప్రక్రియలో చేపట్టిన భద్రతపై మంగళవారం సీసీసీలోని పోలీస్‌కమిషనరేట్‌లో సీపీ మాట్లాడారు. ఇతర జిల్లాలతో పోల్చితే నగరంలో పోలింగ్ శాతం తక్కువగా ఉంటుందని, అర్హులందరూ తమ ఓటుహక్కును సద్వినియోగించుకోవాలన్నారు. నగరంలో 15 నియోజకవర్గాల్లో 17వందల ప్రాంతాలల్లో 4915 పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ కొనసాగుతుందన్నారు. 666 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించామని తెలిపారు. ఈనెల 30న పోలింగ్ సందర్భంగా ఏడు జోన్లలో క్షేత్రస్థాయిలో పోలీసింగ్ సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు. సివిల్, టాస్క్‌ఫోర్సుతోపాటు 40 కంపెనీల కేంద్ర బలగాలను ఉపయోగిస్తున్నామన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పాత నేరస్తులు, రౌడీషీటర్ల కదలికలపై ఆరా తీశామన్నారు. నగరంలో 7జోన్లలో 1600ల రౌడీ షీటర్లున్నారని, ప్రతి రోజు 600వందల మంది రౌడీ షీటర్ల ఇండ్లకు అర్ధరాత్రి వెళ్లి తనిఖీలను చేశామన్నారు. ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు 2.5లక్షల వాహనాలను తనిఖీ చేశామని, రూ.63 కోట్ల నగదుతోపాటు ఇతర విలువైన వస్తువులను, నెంబర్‌ప్లేట్స్ లేని వాహనాలతో పాటు సరైన పత్రాలు, లైసెన్స్ లేని వాహనాలను సీజ్ చేశామన్నారు. లైసెన్స్ గన్స్‌ను డిపాజిట్ చేశారన్నారు. 31 ప్రాంతాల్లో చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో మద్యం తాగి వాహనాలు నడిపించిన 7వేల మంది వాహనదారులను పట్టుకున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు, పరిసర ప్రాంతాలల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని, ఎప్పటికప్పుడు వాటిని అధికారులు పరిశీలిస్తారన్నారు. ఓటింగ్ వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు వాహనాలపై వచ్చేవారు తప్పని సరిగా హెల్మెట్ దరించాలని, వాహనపత్రాలు, లైసెన్స్‌ను వెంట తీసుకుని రావాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో 144సెక్షన్ అమల్లోఉందన్నారు. పోలింగ్ కేంద్రాల 200 మీటర్లలోపు గుంపులుగుంపులుగా నిల్చోరాదని, లైన్‌లోవున్న ఇతర ఓటర్లతో మాట్లాడ కూడదన్నారు. సరిగా విధులు నిర్వహించని పోలీసులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో ప్రధాన మంత్రి, కేంద్ర హెూం మంత్రితోపాటు బీజేపీ, కాంగ్రెస్, బీఎస్‌పీ, సీపీఐ(ఎం) పార్టీలకు చెందిన కేంద్రం లోని ప్రముఖులు, వివిధ రాష్ట్రాకు చెందిన ముఖ్య మంత్రులు, ఉపముఖ్య మంత్రులు, మంత్రులతో పాటు తెంగాణలో సీఎం, మంత్రులు, ఇతర పార్టీలకు చెందిన ప్రముఖులు ప్రచారంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. ముందస్తు చర్యలతో ప్రశాంత వాతావరణంలో ప్రచార ప్రక్రియను పోలీస్ అధికారులు పూర్తి చేశారన్నారు. సహకరించిన ఇతర శాఖల అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ ప్రక్రియను పూర్తిచేసేందుకు నగరవాసులు సహకరించాలని కోరారు. ఎవరైనా చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జీ.నారాయణమ్మ కాలేజీలో గ్రీన్‌బీజీ హ్యాకథాన్



నవతెలంగాణ - జూబ్లీహిల్స్

జీ.నారాయణమ్మ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (ఫర్ ఉమెన్) అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ ఆధ్వర్యంలో నవంబర్ 24, 25 తేదీల్లో గ్రీన్‌బీజ్ హ్యాకథాన్ 2023ని నిర్వహించింది. వ్యర్థ పదార్థాల నిర్వహణలో స్థిరమైన పరిష్కారాల దిశగా జరిగే ప్రయాణంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచినది. భారతదేశంలోని వివిధ ప్రముఖ విశ్వవిద్యాలయాల నుండి నమోదు చేసుకున్న 122 విద్యార్థి బృందాలలో, 25 ఆవిష్కరణలు, సాధ్యత, సంభావ్య ప్రభావం వంటి ప్రమాణాల ఆధారంగా షార్ట్‌లిస్ట్ చేయ బడ్డాయి. విద్యార్థి బృందాలు 24 తీవ్రమైన గంటల వ్యవధిలో హ్యాకథాన్‌లో వివరించిన క్లిష్టమైన సవాళ్లను పరిష్కరించడం లో అసాధారణమైన సృజనాత్మకత, సహ కారం, ఆవిష్కర ణలను ప్రదర్శించారు. వివిధ కళాశాలల నుండి వచ్చిన, విద్యార్థులు హ్యాక థాన్‌కు ప్రత్యేకమైన దృక్కోణాలు, నైపుణ్యాలను తీసుకువచ్చారు. క్రాస్-డిసిప్లినరీ సహకారం యొక్క డైనమిక్ వాతావరణాన్ని సృష్టించారు. జీఎన్ఐటీఎస్ క్యాంపస్‌లో నిర్వహించబడిన ఈ హ్యాకథాన్ విద్యార్థుల సహకారం, ఆలోచనల మార్పిడికి అనువైన వాతావరణాన్ని అందించింది. ప్రతిభా భారతి, నేచర్స్ బయో ప్లాస్టిక్, హైదరాబాద్ వ్యవస్థాపకురాలు, వరద్ రాజన్ కృష్ణ సీనియర్ సలహాదారు, ఐఐటీ, టీఐహెచ్, రాజిందర్ లాంబా, చైర్మన్, లాంబా గ్రూప్, బెంగళూరు ప్రొఫెసర్ జీఎస్ ప్రసాద్ డైరెక్టర్ ఐఎస్ పీఐఆర్ఈ,హెచ్‌సీయు ముఖ్య అతిథులుగా పాల్గొని మార్గదర్శకులుగా కూడా వ్యవహరించారు. వారి నైపుణ్యం, వారి మార్గదర్శకత్వం హ్యాకథాన్‌కు విలువైన కోణాలను జోడించడమే కాకుండా విద్యార్థి బృందాల అభ్యాస అనుభవాన్ని సుసంపన్నం చేశాయి. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. రమేష్ రెడ్డి, డీన్ ఆఫ్ అకాడమిక్స్ డాక్టర్ కె. రామలింగారెడ్డి, డీన్ ఆఫ్ఐ అండ్ఐ డాక్టర్ ఎన్. కళ్యాణి, డీన్ ఆఫ్ ఆర్ అండ్ డి డాక్టర్ ఎం. సీత విజేతలకు నగదు బహుమతులతో సత్కరించారు.

30న నప్కాన్, 2023 అలర్జీ ఇమ్యూనోథెరపీ వర్క్ షాప్



నవతెలంగాణ-బంజారా హిల్స్

బ్రేకింగ్ గ్రౌండ్స్ ఇన్ అలర్జీ చికిత్స పేరుతో హైదరాబాదులోని అమీర్ పేట ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్‌లో నిర్వహించబడుతున్న నప్కాన్, 2023 అలర్జీ ఇమ్యూనోథెరపీ వర్క్ షాప్‌లో ప్రపంచ ప్రఖ్యాత అలర్జీ స్పెషలిస్టులు పాల్గొనను న్నారు. అలరీ, ఇమ్యూనాలజీలో ప్రఖ్యాతి గడించిన నిపుణులు, పుస్తక రచయితలతో కూడిన ప్రసంగాలు అలర్జీ సంబంధిత వ్యాధుల చికిత్సపై జాతీయ, అంతర్జాతీయ స్థాయి నిపుణుల కలయిక భారత దేశం నుండి ఎంపిక చేయబడిన 100 మంది వైద్యులకు అంతర్జాతీయ నిపుణు లచే ప్రత్యేక శిక్షణ 8వేల మంది రోగులకు ఇమ్యూనోథెరపీ విజయవం తంగా అందించడంతో పాటు వందలాది బయోలాజికల్స్‌ను చికిత్సలో అందుబాటులోనికి తీసుకొని రావడమే లక్ష్యంగా పనిచేస్తామని తీర్మానించారు. ఈ నెల 30 నవంబర్ ఉదయం 9 గంటల నుండి సాయంత్ర 6.30 వరకూ నిర్వహించబడే ఈ వర్క్ షాపును ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్, అమీర్ పేటలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ప్రపంచం నలుమూలల నుండి వర్క్ షాపుకు హాజరయ్యే నిపుణులతో చర్చించడానికి మీడియాకు ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు. అలర్జీ స్కిన్ ప్రిక్ టెస్ట్ చేయడంపై ప్రత్యక్ష ప్రదర్శన ఈ వర్క్ షాపులో వైద్యులకు చూపించబడుతుంది. ప్రాక్టీసు చేస్తున్న వైద్యులు, వైద్య, విద్యను అందించే అధ్యాపకుల మధ్య ప్రత్యేక సెషన్ ఏర్పాటు చేయబడిందనీ ప్రపంచ ప్రఖ్యాత అలర్జీ నిపుణులైన డా.పి కె వేదాంతం,డా.రాజ్ కుమార్, గిరోగియో వాల్టర్ కనోనికా సూచించారు. ఈ సదస్సులో డా.పాల్ వైటేకర్, డా.వినయ్ మెహతా లతో పాటూ డా.కిరణ్ వి గాడ్సే, డా.సుబ్రమణియన్ నటరాజన్, డా.పూనమ్ సుబ్రమణియన్, డా. వ్యాకరణం నాగేశ్వర్లు ఈ వర్క్ షాపులో పాల్గొంటున్న పేరు గడించిన నిపుణులు, వీరందరూ గత నాలుగు దశాబ్దాలుగా 29 వేల కేసులకు చికిత్స అందించే సమయంలో గడించిన తమ అనుభవాలను పంచుకో నున్నారు. వందలాది బయోలాజికల్స్‌ను చికిత్సలో ఎలా ఉపయోగించవచ్చో చర్చించనున్నారు.

అందరూ ఓటేయ్యాలి..

ప్రజాస్వామ్య స్ఫూర్తిని భవిష్యత్తు తరాల వారికి చూపాలి

ప్రజాస్వామిక పరిరక్షణ వేదిక పిలుపు..



నవతెలంగాణ-బంజారా హిల్స్

రాజ్యాంగం మనకు కల్పించిన గొప్ప అవకాశం మరోరకంగా వరం ఓటు.. ప్రజల కోసం, ప్రజలే చేత, ప్రజల యొక్క పాలన.. మన రాజ్యాంగ నిర్మాతలు ఆశించింది. కానీ ఇప్పుడేం జరుగుతోంది.. ఓటు వేయడం మీ వంతు.. పాలించడం మా వంతు అనే స్థాయికి చేరింది. అది మారాలి. ప్రజలే దేవుళ్ల అనుకునే నాయకత్వం ఎంపిక చేసుకోవాలి. అందుకు ప్రజలంతా తప్పక ఓటు వేయాలి అనే నినాదంతో ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో సదస్సు జరిగింది. ఈ సదస్సుకు అఖిల భారత వర్కింగ్ జర్నలిస్టు సంఘం జాతీయ అధ్యక్షుడు కే. కోటేశ్వరరావు అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నిష్పాక్షికంగా, నిర్భయంగా, నిజాయితీగా ఓటు వేయాలని, ప్రలోభాలకు లోనైన వ్యక్తి ప్రశ్నించే హక్కును కోల్పోతారని, ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఒక్క సారి ఓటు వేసి చూడు నిత్యం నాయకుడు జనం మధ్యలో వుంటాడు. జనం కోసం పని చేస్తారని, లేకుంటే మళ్లీ ఎన్నికల నాడే వస్తాడు. మళ్ళీ మళ్ళీ నోటుతో ఓటు కొంటాడు. జనాన్ని మర్చిపోతాడు. ఓటును అమ్ముకునే వారు అభివృద్ధి గురించి నిలదీసే హక్కు కోల్పోతారు. జనానికి నోటు అలవాటు చేసిందే నాయకుడైనా.. ఆ నాయకుడి నోటును కాదనుకుంటే చాలు అభివృద్ధి మన ముంగిట్లో వాలుతుందన్నారు. అనంతరం సీనియర్ జర్నలిస్టు, మలి దశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోసిన సామాజిక వేత్త, పాశం యాదగిరి మాట్లాడుతూ జర్నలిస్టు ప్రశ్నించాలి. ఆ ప్రశ్నే ఆయుధంగా ముందుకు సాగాలి. ప్రశ్నతోనే తెలంగాణ సమాజంలో చైతన్యం నింపాలన్నారు. జర్నలిస్టుల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు అనంచిన్ని వెంకటేశ్వర రావు మాట్లాడుతూ విద్యావంతమైన సమాజ నిర్మాణం జరిగినా, నాయకులను ప్రశ్నించే తత్వం ఎవరిలోనూ పెరగడం లేదు. ప్రతి వ్యక్తి నాకెందుకు అనుకుంటే తెలంగాణ వచ్చేదే కాదు. సకల జనులు ఏకమై, ఒకటే గొంతుకై, జన విధానములో తెలంగాణ అయి, రణ నినాదం చేసి తెలంగాణ సమాజం కొట్లాడింది. అలాంటి తెలంగాణలో ఎన్నికల వేళ ఓటు చైతన్యం రావాలన్నారు. బిఎస్. రాములు మాట్లాడుతూ ఈ తరానికి ఏమైంది. ఇప్పటికీ పల్లెల్లో ఓటు వేయలేకపోతే బతికున్నా వచ్చినట్లు లెక్క అనుకునేవారు చాలా మంది వున్నారు. కానీ పట్టణాలలో, ముఖ్యంగా హైదరాబాదు లాంటి నగరాలలో కనీసం 40 శాతం ఓటింగ్ జరగడం లేదన్నారు. జర్నలిస్టు ఫెడరేషన్ అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలి. యువత తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాల ని సూచించారు. ఈ కార్యక్రమంలో బి. హరినాథ్, సి.హెచ్. వెంకటేశ్వర్లు, పురుషోత్తం, రవికుమార్, రాజు నరసింహ, కన్నగౌడ్, పులిపలుపుల ఆనందం, నారా యణరావు, హనుమాండ్లు, సుబ్రహ్మణ్యం, రఘున ందన్, ప్రసాద్, సత్తార్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
బుధవారం | నవంబర్ 29 2023 | www.navatelangana.com

స్కూల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ముజీబ్‌కు సన్మానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ మేధావుల ఫోరమ్(టిప్) ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా టీఎన్జీవోస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేనిని(ముజీబ్) జస్టిస్‌లు వామన్ రావు, చంద్రయ్య, పి.ఎస్.నారాయణ, ఎం.వెంకటేశ్వరరెడ్డి సమక్షంలో సేవారత్న పురస్కార్‌తో సత్కారించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం నాంపల్లి గృహకల్పలోని టీఎన్జీవోస్ భవన్‌లో ఆ సంఘం స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.ఆర్.రాజ్‌కుమార్, ఎం.భాస్కర్, కోశాధికారి ప్రేమ్, ఈసీ మెంబర్ ముజాహిద్, వారి కార్యవర్గం అధ్వర్యంలో పూలబోకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్వో వహీద్, రమేష్, యోగి, సూర్య ప్రకాష్, అనిల్, మీర్జా, అజీజ్, సాదత్, పరమేష్, జమీల్, సర్ఫరాజ్, ఇమ్రాన్, జీషాన్ పాల్గొన్నారు.

నర్సింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో హ్యాకథాన్

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడమే తమ కళాశాల లక్ష్యం : కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి

నవతెలంగాణ-దుండిగల్

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రతి సంవత్సరం కళాశాలలో హ్యాకథాన్ కార్యక్రమం నిర్వహిస్తామని కళాశాల కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి తెలిపారు. మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం కంప్యూటర్ సైన్స్ విభాగం, వ్యాల్యూలాడెన్ సంస్థ ఆధ్వర్యంలో హ్యాకథాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల కార్యదర్శి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పలు క్లిష్టమైన



సమస్యలను పరిష్కార మార్గాలు తెలుసుకునేందుకు ,విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తి పెంపొందించేందుకు, వారి ప్రతిభను వెలికి తీసేందుకు,నైపుణ్యాన్ని పెంపొందించడానికి హ్యాకథాన కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్ లోకనాథం మాట్లాడుతూ దైనందిక జీవితంలో విద్యార్థులు ఎదుర్కొనే కొన్ని ముఖ్యమైన సమస్యలను పరిష్కరించ డానికి,సంస్కృతి సాంప్రదాయ, ఉత్పత్తి ఆవిష్కరణ విషయాలను తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడు తుంది అన్నారు. అనంతరం కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి సుజిత్, వ్యాల్యూ లాడెన్ సంస్థ అధ్యక్షులు మాట్లాడారు. అనంతరం హ్యాకథాన్‌లో విజేతగా నిలిచిన వారికి నగదు బహుమతిలని కళాశాల చైర్మెన్ జె.నర్సింహ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జె.నర్సింహారెడ్డి, కోశాధికారి జే. త్రిలోక్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా ఆర్ లోకనాథం విభాగాధిపతి సుజిత్, డీన్ డా. రామ సుబ్బారెడ్డి, కార్యక్రమ సమన్వయకర్త సుశీల్, కవిత ,రాజు పలు విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు మన జన్మ హక్కు



త్రివేణి పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఓటు హక్కు మన జన్మ హక్కు అని, నేటి బాలలే రేపటి బావిభారత పౌరులని, ప్రజాస్వామ్య సౌధానికి వారే పునాదులని చింతల్ బ్రాంచ్ త్రివేణి పాఠశాల ప్రిన్సిపల్ ఈ.వి. సుబ్బారావు అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధి త్రివేణి పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు (ఓటు హక్కు లేకున్నా) "ఓటు విలువ – మన హక్కు" అనే అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తప్పకుండా ఓటేయాలని అమ్మానాన్నలకు ప్రత్యేకంగా గుర్తు చేస్తామని అధ్యాపక బృందంతో కలిసి విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఎన్నికలలో ఓటు వేయటం, ప్రతి భారతదేశ పౌరుని హక్కు అని, విధిగా ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.ఓ. వెంకట్రావు, కిడ్స్ ప్రిన్సిపల్ నళిని, ఇంచార్జ్ క్రాంతి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా

బైక్ ర్యాలీ లో ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ

నవతెలంగాణ-కూకట్‌పల్లి



రాబోయే ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ప్రభుత్వ విప్‌అరెకపూడిగాంధీ గెలుపునకు వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని, పలు కాలనీలలో కార్పొరేటర్ రోజాదేవి రంగరావు, బీఆర్‌ఎస్ నాయకులు,కార్యకర్తలతో కలిసి ద్విచక్ర వాహన్ ర్యాలీని మంగళవారం అరెకపూడి గాంధీ ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో రూ.9 వేల కోట్ల రూపాయల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గంను అభివృద్ధి చేశామని, రాబోయే ఎన్నికలో బీఆర్‌ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో, రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిది ఏండ్లలో చేసిన అభివృద్ధి ,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు, అత్యధిక మెజారిటీతో విజయం సాధించడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, శ్రేయ భిలాషులు పాల్గొనడం జరిగింది.

బీఆర్ ఎస్‌లో చేరిన నేమూరి సాయి కుమార్ గౌడ్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

తెలంగాణ గౌడ సంఘం నాయకులు నేమూరి సాయి కుమార్ గౌడ్ బీఆర్‌ఎస్‌లో చేరారు. మంగళవారం ఆయన అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకుడు కన్నా రావు సమక్షంలో తన అనుచ రులతో కలిసి గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీఆర్ ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపిం చేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. నాయకులు విఎన్ రాజు, డోలి సుధీర్, సురేష్, కృష్ణ వేణి, మాధవి తదితరులు పాల్గొన్నారు

బీజేపీ బైక్ ర్యాలీలు

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని డివిజన్‌లలో శ్రీశైలంగౌడ్‌కు మద్ద తుగా బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు వేలాది బైక్‌లతో ర్యాలీలు చేపట్టారు.



ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి ఆరేకపూడి గాంధీని వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించుకోవ డానికి, ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో, రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్ పార్టీకి శ్రీరామ రక్ష అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిది ఏండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు తెలిపారు. పాదయాత్ర చేస్తూ ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఆప్యాయంగా స్వాగతం పలుకుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ మరియు బస్తి కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు, బస్తి వాసులు, బీఆర్‌ఎస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

మర్రి గెలుపు ప్రగతికి మలుపు

సుభిక్షమైన పాలనకు బీఆర్‌ఎస్‌ను బలపర్చండి: ఎమ్మెల్సీ శాంబిపూర్ రాజు

నవతెలంగాణ-మల్కాజిగిరి



మల్కాజిగిరి నియోజకవర్గ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి నియోజకవర్గపరిధిలో 141 గౌతం నగర్ డివిజన్ ఇందిరా నెహ్రూనగర్ వద్ద మేకల సునితారాము యాదవ్ ఏర్పాటు చేసిన డివిజన్ స్థాయి కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో సోమవారం రాత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శాంబిపూర్ రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో సుభిక్షమైన పాలనకోసం బీఆర్‌ఎస్‌ను బలపర్చాలని అన్నారు. మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గౌతంనగర్‌లో ఆటపాటలతో మీరందరూ ఇక్కడకి చేరిన మహిళలు ప్రజలు యువకులు నాకు మద్దతుగా బీఆర్‌ఎస్ పార్టీ గెలుపునకు ఏకగ్రీవ తీర్మా నం చేసినందుకు హృదయపూర్వక ధన్యవాదాలని తెలిపారు. మల్కాజగిరి అభివృద్ధి ఇదే స్ఫూర్తితో ఇదే ఉత్సహంగా మోడల్ మల్కాజగిరి అభివృద్ధికి సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, కారు గుర్తుకి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జీ శంభిపుర్ రాజు గారు, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మెన్ నందికంటి శ్రీధర్ గారు, సర్కిల్ ఎన్నికల ఇంఛార్జి జితేందర్ రెడ్డి గారు, జేఏసీ వెంకన్న తదితరలున్నారు.

అభివృద్ధిలో యువకుల పాత్ర ఎంతో కీలకం

ఎమ్మెల్యే కేపీ వివేకానంద

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్



మంగళవారం ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద జరిగిన చేరికల కార్యక్రమంలో కైసర్ నగర్ కు చెందిన మహిళా నాయకురాలు మామి యువ నాయకులు జహంగీర్ల ఆధ్వర్యంలో 50 మంది యువకులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద సమక్షంలో ఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో యువకుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఈ అభివృద్ధిని ఇలాగే కొనసాగించేందుకు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మూడవ నెంబర్ పై ఓటు వేసి బిఆర్‌ఎస్ పార్టీని భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన వారు : ఎండి ఇస్మాయిల్, సయ్యద్ మునావర్, సయ్యద్ అఫ్జోర్, ఇర్ఫాన్, సల్మాన్, అన్వర్, సుల్తాన్, యూసుఫ్, ఇమ్రాన్, ఖుదుస్ లతో పాటు 50 మంది...ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
బుధవారం | నవంబర్ 29 2023 | www.navatelangana.com

మర్రి గెలుపు కోరుతూ భారీ పాదయాత్ర

నవతెలంగాణ-మల్కాజిగిరి

ఎన్నికల ప్రచార ఘట్టం మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు ఆఖరి రోజు కావ డం తో మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి గెలుపు కోరుతూ అయన ఆధ్వ ర్యంలో మౌలాలి కమాన్ నుండి ఓల్డ్ సఫిల్ గూడా, వినాయక నగర్, ఆనంద్ బాగ్, మల్కాజిగిరి నుండి మిర్జాలగుడా చౌరస్తా వరుకు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో డివిజన్ కార్పొ రేటర్లు, డివిజన్ ఇన్‌చార్జీలు, పార్టీ ఇంచార్జీలు డివిజన్ ప్రెసిడెంట్లు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు కార్యకర్తలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 30 వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ప్రజలు తనను ఆశీర్వదించాలని కోరారు.



మళ్లీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే పట్టం కట్టాలి



- **కూకట్‌పల్లి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు**

నవతెలంగాణ-కేపీహెబీ

ఈ పదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధిని గమనించి తిరిగి మళ్లీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే పట్టం కట్టాలని కూకట్‌పల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారం చివరి ఘట్టానికి చేరుకున్న సందర్భంగా కృష్ణారావు బోయిన్‌పల్లిలోని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్‌తో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యువత భారీ ఎత్తున హాజరై బైక్ ర్యాలీ నిర్వహిస్తూ గల్లిగల్లీకి బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చూపుతూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా కృషా రావు మాట్లాడుతూ ప్రశాంతమైన జీవనం కొన సాగాలంటే కారు గుర్తుపై ఓటు వేయాలని తనను అఖండ మెజారిటీతో గెలిపిస్తే మరిన్ని నిధు లు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని ఇంకా అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళదామని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఓటు హక్కు వినియోగించుకుని అభివృద్ధిలో పాలుపంచుకోవాలి

మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో కొనసాగించాలంటే ముఖ్యమంత్రిగా మళ్ళీ కేసిఅర్‌కే పట్టం కట్టాలని కూకట్‌పల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు తెలిపారు. మంగళవారం ఎన్నికల ప్రచారం చివరి ఘట్టానికి చేరుకున్న సందర్భంగా, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగి ంచుకోవాలని. ఓటు అనేది మన భవిష్యత్తు నిర్ణయించేదిగా ఉంటుందని, అందుకనే ఎవరు కూడా అలసత్వం వహించకుండా ఓటు హక్కు వినియోగించుకుని అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. గత 10 ఏళ్ల గా కూకట్ పల్లి నియోజకవర్గం ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దామని, ఇంకా భవిష్యత్తులో మరిన్ని మంచి పనులు చేయడానికి తమ,అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో గెలిపిస్తారని ప్రార్థించారు.





తెలంగాణ అభివృద్ధి పదంలో కొనసాగించాలంటే మళ్ళీ ముఖ్యమంత్రిని కేసీఆర్ నే ఎన్నుకుందామని పిలుపునిచ్చారు.

భారీ ర్యాలీతో ప్రచారం చేసిన తూము శ్రావణ్ కుమార్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

గత పదేళ్ళలో చేసిన అభివృద్ధిని గుర్తించి కారు గుర్తుకు ఓటు వేసి మాధవరం కృష్ణా రావును గెలిపించాలంటూ మంగళవారం తూ ము శ్రావణ్‌కుమార్ ప్రచారం నిర్వహించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావుకి మద్దతుగా, మూసాపేట్ డివిజన్ పరిధిలోని మూసాపేట్, జనతానగర్, భరత్‌నగర్ ఈ డబ్ల్యుఎస్‌లలో భారీ ర్యాలీతో, మోతీనగర్‌లో భారీ బైక్‌ర్యాలీతో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ప్రచారం నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ సి.హెచ్ సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, కర్క పెంటయ్య, జిల్లా గోపాల్, నపారి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అవకతవకలపై విచారణ కమిటీ వేయాలి

జేఎన్టీయూ హెచ్‌జేపీసీ, విద్యార్థుల వినతి

నవతెలంగాణ-కేపీహెబీ



జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ ఎగ్జామినేషన్ బ్రాంచ్‌లో జరిగిన అవకతవకలపై విచారణ కమిటీ వేయాలని జేఎన్టీయూ హెచ్‌జేపీసీ, విద్యార్థులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనివర్సిటీలో ఎగ్జామినేషన్ బ్రాంచ్‌లో పలు అవకతకలు జరుగుతున్నాయన్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను బలి చేసి దాని వెనుకున్న అధికారులు కుట్ర దారులు తప్పించుకుంటున్నారన్నారు. దీని వెనుక యూనివర్సిటీ అధికారులు హస్తం ఉందన్నారు. దానిపై పూర్తి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ వీసీ, రిజిస్ట్రార్, రెక్టార్ స్పందించాలని డిమాండ్ చేశారు. అనంతరం వీసీకి వినతి పత్రం అందజేశారు.

గులాబీ మయంగా సుభాష్ నగర్ డివిజన్

వివేకానందకి ఘన స్వాగతం పలికిన నాయకులు, పలు కాలనీల వాసులు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



మంగళవారం 130- సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని వెంకటాద్రి నగర్, కృష్ణానగర్ లేఔట్, సుభాష్ నగర్ లాస్ట్ బస్టాప్, ఇబ్రహీం లేఔట్, గణేష్ గ్రౌండ్స్, సుభాష్ నగర్ ఫేస్ 1, కుత్బుల్లాపూర్ మెయిన్ రోడ్, భాగ్య లక్ష్మి కాలనీ, కృష్ణమూర్తి నగర్, జె. కే. నగర్ లలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద గారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని బస్తీలు, కాలనీలలో అభివృద్ధి పనులు చేపడుతూ అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించామన్నారు. ఈ సంక్షేమాన్ని ఇలాగే కొనసాగించేందుకు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మూడవ నెంబర్ పై ఓటు వేసి ముచ్చటగా మూడవసారి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు.ఈ కార్యక్ర మంలో స్థానిక కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వివేకానంద హ్యాట్రిక్ విజయం ఖాయం



- **మైనారిటీ ప్రజల సంక్షేమం, అభ్యున్నతికి కృషిచేసిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్:**
- **ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ వివేకానంద**

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మైనారిటీ ప్రజల సంక్షేమం, అభ్యున్నతికి కృషిచేసిన బీఆర్ఎస్ పార్టీకి తమ మద్దతు ఉంటుందని, ఎమ్మెల్యే కేపీ వివేకానంద అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ జామియాత్ ఉలా మా- ఈ-హింద్ సంస్థ తమ సం పూర్ణ మద్దతు తెలియజేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకా నంద మాట్లాడుతూ మైనారిటీల అభ్యు న్నతి, సంక్షేమం కోసం మైనార్టీ రెసిడెన్షియల్ స్కూళ్ల సంఖ్య పెంపు, షాదీ ముబారక్, రంజాన్ తోఫా, విదేశాల్లో చదివే మైనార్టీ విద్యార్థుల కోసం ఇరవై లక్షల రూపాయల స్కాలర్షిప్ వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుపరిచిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. మైనా రిటీల అభ్యున్నతి, సంక్షేమం కోసం పనిచేసే బీఆర్ఎస్ పార్టీని మరోమారు మూడవ నెంబర్ పై ఓటు వేసి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జామి యాత్ ఉలామా - ఈ - హింద్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మొహ మ్మద్ షకీల్, మౌలానా అబ్రా ర్ అహ్మద్, ఉపాధ్యక్షులు మౌలానాలు నయీమ్ సాబ్, సభ్యులు తాషారిక్ ఆలం, శంషాద్, అజారుద్దీన్, ముస్తాకీమ్, ఇర్ఫాన్, అబ్దుల్ రెహమాన్, అబ్దుల్ ముజీబ్, మహబూబ్, సలీం, టిఆర్ఎస్ నాయకులు అబ్దుల్ ఖాదీర్, సిరాజ్ భాయ్ పాల్గొన్నారు.



కేపీ వివేకానందను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే కేపీ వివే కానంద గెలుపును కాంక్షిస్తూ పార్టీ ప్రచార కార్యక్రమం చివరి రోజు మంగళవారం డిప్యూటీ మేయర్ ధన రాజ్ యాదవ్, కార్పొరేటర్ సురేష్ రెడ్డి ఆధ్వ ర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని క్రీడా మైదానంలో జై తెలంగాణ, జై కెసిఆర్,జై బీఆర్ఎస్ నినాదాలతో,కేపీ వివేకానంద నాయకత్వం వర్ధిల్లాలని, కారుగుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే కేపీ వివేకానంద గెలుపును కాంక్షిస్తూ డిప్యూటీ మేయర్ ధనరాజ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ ప్రచార కార్యక్రమం నిర్వహిం చారు. మంగళవారం చివరి రోజు సందర్భంగా మంగళవారం డిప్యూటీ మేయర్ ధనరాజ యాదవ్, ఎన్ఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయప్రసాద్, సీనియర్ నాయకులు కొలన్ గోపాల్ రెడ్డి ,ర్యాలీలో సత్తా చాటిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యాల యం నుండి వందల సంఖ్యలో భారీ ర్యాలీగా నిజాంపేట్ ఆయా డివిజన్ల పరిధిలో జై తెలంగాణ ,జై కెసిఆర్,జై బిఆర్ఎస్ నినాదాలతో,కేపీ వివేకానంద నాయకత్వం వర్ధిల్లాలి అంటూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





బౌరంపేట్‌లో ఇంటింటికి తిరిగి ఎమ్మెల్సీ ప్రచారం

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బౌరంపేట్‌లోని వివిధ భస్తీలలో ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు బీఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే అభ్యర్థి కేపి వివేకానందని భారీ మెజారిటీతో విజయం అందించాలని ఇంటింటికి పాదయాత్రగా తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్ ని హ్యాట్రిక్ సీఎం గా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి ,కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి , నాయకులు ధర్మారెడ్డిలో, విష్ణువర్ధన్ రెడ్డి , నవీన్, పార్టీ శ్రేణులు, ప్రజలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలో పేదల జీవితాలు దుర్భరం



నవతెలంగాణ-దుండిగల్

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ద కాలంగా పేద ప్రజలకు మౌలిక సౌకర్యాలతో పాటు అభివృద్ధి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, బిఆర్ఎస్ పాలనలో పేద మధ్య తరగతి కుటుంబాల పరిస్థితి దుర్భరంగా మారిందని కుతుబుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలను హనుమంత రెడ్డి తెలిపారు. దుండిగల్ మునిసిపాలిటీ బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో ఎన్నికల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలియజేయడంతో కొలను హనుమంత్ రెడ్డి ప్రజల సమస్యల పట్ల స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తప్పకుండా మౌలిక వసతులతో పాటు అభివృద్ధి పట్ల అండగా ఉండి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

7

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మేడ్చల్-ఉప్పల్

బుధవారం | నవంబర్ 29, 2023 | www.navatelangana.com

ఒక్క అవకాశం ఇవ్వండి..అభివృద్ధి చేస్తా

- నా కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు
- ప్రతి ఒక్కరినీ కడుపులో పెట్టుకుని చూసుకుంటా
- బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి
- ఉప్పల్ నియోజకవర్గంలో భారీ ఎత్తున బైక్ర్యాలీ



నవతెలంగాణ-కాప్రా

ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి అన్నారు. మంగళవారం ఉప్పల్ ఎన్నికల ఇన్చార్జి రావుల శ్రీధర్రెడ్డి ఆధ్వర్యంలో 6వేల బైక్లతో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, చేయబోయే పనులను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఓపెన్ టాప్ వాహనంలో ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీలో ముందుకు సాగారు. ప్రచారానికి చివరిరోజు కావడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఏఎస్ రావు నగర్ నుంచి మొదలైన ర్యాలీ ఈసీఐఎల్, కాప్రా, మీర్పేట్ హెచ్బీ కాలనీ, మల్లాపూర్, నాచారం, హబ్సిగూడ, ఉప్పల్ వరకు సాగింది. ఈ భారీ బైక్ ర్యాలీ కార్యకర్తల్లో జోష్ నింపింది. ఉప్పల్ నియోజకవర్గం రహదారులన్నీ బీఆర్ఎస్ జెండాలతో గులాబీమయం అయ్యాయి. జై తెలంగాణ.. జై కేసీఆర్.. కారు గుర్తుకు మన ఓటు నినాదాలతో హోరెత్తించారు. పాటలతో డీజే సౌండ్లో పార్టీ శ్రేణులు అంతా డాన్సులతో సందడి చేశారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఒక్క అవకాశం ఇవ్వండి ఉప్పల్ ప్రజలకు సేవ చేస్తా అని కోరారు. ఉప్పల్ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంటానని, ఈనెల 30వ తారీఖున జరిగే ఎన్నికల్లో ఈవీఎం మిషన్లో మూడో నెంబర్లో ఉన్న కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గెలిచిన తర్వాత మీ అందరినీ కంటికి రెప్పల కాపాడుకుంటూ, కడుపులో పెట్టుకుని చూసుకుంటానన్నారు. టికెట్ ఇచ్చిన రోజు నుంచి 40 రోజులుగా పార్టీ శ్రేణులు విశ్రాంతి లేకుండా ప్రజల్లో తిరుగుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రేమ పూర్వకంగా ప్రతి ఓటరును కలుస్తూ కష్టపడుతున్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. పోలింగ్ రోజు వరకు పార్టీ శ్రేణులంతా సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ ర్యాలీలో ఎంబీసీ మాజీ చైర్మెన్ తాడూరి శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు జెర్రిపోతుల ప్రభుదాస్, బొంతు శ్రీదేవి యాదవ్, శాంతి సాయి జెన్ శేఖర్, పన్నాల దేవేందర్ రెడ్డి మాజీ కార్పొరేటర్లు గుండారపు శ్రీనివాస్ రెడ్డి, పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, గొల్లూరి అంజయ్య డివిజన్ అధ్యక్షులు, సెక్రటరీలు, పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

గుజరాతీయులకు అండగా ఉంటా : బీఎల్ఆర్



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గం డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ గుజరాతీ భవన్లో బీఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్రెడ్డి ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, మార్వాడీ సంఘం అధ్యక్షులు కైలాష్ శర్మ కలిసి శ్రీ కుట్చ్ కడ్వ పటీదార్ సమాజ్ కాప్రా గుజరాతీలతో ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా బండారి మాట్లాడుతూ..ప్రతి ఏడాది గుజరాతీలతో కలిసి దాండియా, గర్బా కార్యక్రమాలకు హాజరు అవుతుంటానని తెలిపారు. గుజరాతీల అందరికీ తాను పరిచయం అవసరం లేని వ్యక్తినని పేర్కొన్నారు, మాతా అమ్మవారి ఆశీస్సులు, మీరంతా ఆశీర్వదించాలని కోరారు. ఈనెల 30వ తారీఖున జరిగే ఎన్నికలలో ఈవీఎం మిషన్లో మూడో నెంబర్లో ఉన్న కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. గుజరాతీలకు ఏ అవసరం వచ్చినా ముందుంటానని, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ ఉప్పల్ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంటానన్నారు. అనంతరం గుజరాతీలు లక్ష్మారెడ్డిని సన్మానించి బండారికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుజరాతి సంఘు అధ్యక్షుడు భవేష్ పటేల్, సెక్రటరీ ముకేశ్ పటేల్, జయంతి భాయ్ పటేల్, చందులాల్ పటేల్, దేవ్ జీ పటేల్, తులసి భాయ్ భగత్, కమలేష్ భాయ్ భగత్, తదితరులున్నారు.



ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు కారు గుర్తును బహుకరిస్తున్న యువ నాయకులు జల్ల లక్ష్మీనాథ్. కేపీ గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తున్న కార్యకర్తలను ఎమ్మెల్యే కేపీ వివేకనంద్ అభినందించారు.

ఘనంగా అయ్యప్ప స్వామి మహాపడి పూజ



నవతెలంగాణ-కాప్రా

కుషాయిగూడ పారిశ్రామికవాడలోని అన్నపూర్ణ ఎస్టేట్లో అయ్యప్ప భక్త బృందం కుషాయిగూడ ఆధ్వర్యంలో అయప్ప స్వామి మహాపడి పూజను కన్నుల పండువగా నిర్వహించారు. గురుస్వామి వాసిరెడ్డి శివప్రసాద్ ఆధ్వర్యంలో మండా గంగాధర్రావు, బింగి శ్రీనివాస్ రావుల 18వ మహాపడి పూజను నిర్వహించారు. పూజా ప్రాంగణంలో విఘ్నేశ్వరుడు, సుబ్రమణ్యాస్వామి, అయ్యప్ప స్వామిల ప్రతిమలతో కేరళ శబరిమల ఆలయం మాదిరిగా బంగారు వర్ణంతో కుడిన 18 పడి మెట్లను ఏర్పాటు చేసి పూలు, పండ్లతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గురుస్వాములు రఘు, ఎస్. ఆర్.శ్రీనివాసరావు, పి.శ్రీనివాసరావు (శేషు), వీరశేకర్, అమర్నాద్ ఎస్.రామారావు, బదార్ల సాంబశివరావు, కోమటినేని విష్ణుమోహన్రావు, బి. ఆనంద్గౌడ్, మధుకర్రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి



- పూలే చిత్రపటానికి నివాళులర్పించిన నాయకులు

నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలానగర్ ఆఫీసులో మహాత్మా జ్యోతిరావు పూలే 113వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి ఎం. శ్రీనివాసరావు, కేకే. ఉన్నికృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేకే. ప్రసాద్ బాబు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలకు పూలే చేసిన సేవలను వివరించారు. నాటి మనువాద భావజాలానికి వ్యతిరేకంగా పోరాటం చేసి విద్యాలయాలు స్థాపించారని పేర్కొన్నారు. బాలికలకు చదువు కోసం ఎనలేని కృషి చేశారని చెప్పారు. బ్రిటిష్ వారు ఏర్పాటు చేసిన హంటర్ కమిషన్ దగ్గర విద్య ఏ విధంగా ఉండాలో ఆనాడే శాస్త్రవిజ్ఞానంతోనే ముందుకు సాగాలని చెప్పారు. పూలే సిద్ధాంతాలను అంబేద్కర్ ఆచరిస్తూ ఆయన అడుగుజాడల్లో నడిచి దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించారని చెప్పారు. శివన్నారాయణ మాట్లాడుతూ.. నాటి దుర్మార్గాలకు వ్యతిరేకంగా పేద ప్రజల హక్కుల రక్షణ కోసం అనేక విధాలుగా కృషి చేశారని చెప్పారు. గొడుగు యాదగిరి రావు మాట్లాడుతూ పూలే తాను చదువుకోవడమే కాకుండా తన భార్యను చదివించి టీచర్గా తయారు చేసి బాలికల కోసం ఎన్నో పాఠశాలలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఆమె మొట్టమొదటి మహిళా టీచర్గా పేరుగాంచారని అన్నారు. అటువంటి మహనీయుని ఆశయాలను పాటించాలన్నారు. కార్యక్రమంలో కోమటి రవి, చంద్రశేఖర్, అశోక్, గౌసియా, అంజలి, జయరాజ్, శివన్నారాయణ, శ్రీనివాస్, నర్సింగరావు, ఆర్. ఎస్. ఆర్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్యూత్ అసోషియోషన్ సభ్యులు ఆధ్వర్యంలో..



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్ గాంధీనగర్లోని కమ్యూనిటీహాల్లో మహాత్మా జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి కార్యక్రమాన్ని గాంధీనగర్యూత్ అసోషియోషన్ సభ్యులు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సైనిక్పురి వద్ద ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. పూలే సంఘ సంస్కర్త, తాత్వికులు, మూఢ నమ్మకాల నిర్మూలన, వితంతు పున:వివాహాలు, సతీ సహగమనాన్ని వ్యతిరేకించారని తెలిపారు. ఎన్నో అవమానాలు ఎదుర్కొని బడుగులు, అంటరాని వారికి, మహిళా విద్యాభ్యాసం కోసం పోరాటాలు చేశారని పేర్కొన్నారు. అనేక పాఠశాలలు స్థాపించి తన భార్యకు విద్యాభ్యాసం నేర్పించి ఆమెను కూడా మహిళా అభ్యుద పోరాటంలో సంఘ సంస్కర్తగా తీర్చిదిద్దారని చెప్పారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ చరిత్రను ఆధునిక ప్రపంచానికి పరిచయం చేశారని తెలిపారు. వారి రచనల ద్వారా బీ.ఆర్ అంబేద్కర్ ప్రభావితులై గురువుగా ప్రకటించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో లోక్ సత్తా నాయకులు శివరామ కృష్ణ , సీపీఐ(ఎం) నాయకులు వెంకట్ , గాంధీనగర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ, బాలయ్య, శ్రీహరి, రాకేష్ , హరి, రాంచందర్, వినోద్, సాయి, రవి, గౌతమ్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
బుధవారం | నవంబర్ 29, 2023 | www.navatelangana.com

అభివృద్ధిని చూసి ఓటు వేయండి : ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. మంగళవారం రంగారెడ్డి నగర్ డివిజన్ నాయకులు, పంచశీల కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కాపా సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో 100 మంది యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కాలనీలల్లో, బస్తీలలో కోట్లాది రూపాయలతో మౌలిక వసతులు కల్పించామన్నారు. అభివృద్ధిని ఇలాగే కొనసాగించేందుకు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మూడో నెంబర్‌పై ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో మందాడి చందు ముదిరాజ్, సాయి, శరత్, హేమంత్, సునీల్, అనిల్ తదితరులున్నారు.

కాంగ్రెస్‌కు ఓటేయండి..వజ్రేష్‌ను గెలిపించడి



- కాంగ్రెస్ నాయకుడు కంఠం కృష్ణారెడ్డి
- అలియబాద్‌లో కాంగ్రెస్ భారీ ర్యాలీ

నవతెలంగాణ-శామీర్‌పేట

కాంగ్రెస్‌కు ఓటేసి వజ్రేష్ యాదవ్‌ను గెలిపించాలని కాంగ్రెస్ నాయకుడు కంఠం కృష్ణారెడ్డి అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మంగళవారం ప్రచారానికి చివరి రోజు కావడంతో శామీర్‌పేట మండలం అలియాబాద్ గ్రామంలో కాంగ్రెస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో గ్రామ ప్రధాన కూడళ్లలో భారీ ర్యాలీ నిర్వహించారు. దీంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు యాదగిరి, సీనియర్ నాయకులు కంఠం కృష్ణారెడ్డి, బండి రాం రెడ్డి, గాదె వెంకటేష్, సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ గెలవాలి



- ప్రముఖ న్యాయవాది జీడిపల్లి రవీందర్‌రెడ్డి

నవతెలంగాణ-శామీర్‌పేట

ప్రజాస్వామ్యం కాపాడడానికి, అన్నివర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ గెలవాలని ప్రముఖ న్యాయవాది జీడిపల్లి రవీందర్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మంగళవారం సాయంత్రం 5గంటలకు ప్రచారం సమయం ముగుస్తుండడంతో ఉమ్మడి శామీర్ పేట మండల వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు ముమ్మర ప్రచారం చేశారు. తూంకుంట మున్సిపాలిటీ, శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల వ్యాప్తంగా ఉదయం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున వెయ్యి బైకులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తూంకుంటలో ప్రముఖ న్యాయవాది జీడిపల్లి రవీందర్‌రెడ్డి కాంగ్రెస్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. మూడుచింతలపల్లి లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జెండా ఊపి బైక్ ర్యాలీ ప్రారంభించారు. ప్రధాన రహదారుల్లో బైక్‌పై ర్యాలీగా వెళ్తూ జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేస్తూ బలప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిడి జైపాల్‌రెడ్డి, శామీర్‌పేట అధ్యక్షుడు యాష్కి శంకర్‌గౌడ్, మూడుచింతలపల్లి మండల అధ్యక్షుడు బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, మండల వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, రాజపుత్ పూజ భరత్ సింగ్, సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, మహేందర్ యాదవ్, రాంచందర్ యాదవ్, అశోక్, మురళీగౌడ్, శ్రీనివాస్ యాదవ్, ఎంపీటీసీ హనుమంతరెడ్డి, అఖిలేష్ రెడ్డి, లక్ష్మీ నారాయణ, జైపాల్ రెడ్డి, టీ.ఆర్.రవీందర్ గౌడ్, శశిధర్ రెడ్డి, తదితరులున్నారు.

ఓటమి భయంతోనే ఆరోపణలు



- ప్రజలను రెచ్చగొట్టేలా బీఆర్ఎస్ చర్యలు
- వక్ఫ్ భూమి సమస్యకు పరిష్కారం ఏదీ
- మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ గ్రాఫ్ రోజు రోజుకూ తగ్గుతుండడంతో ఆ పార్టీ నేతలు అవాకులు చెవాకులు పేలుతున్నారని బోడుప్పల్ కార్పొరేషన్ కాంగ్రెస్ నాయకులు అన్నారు. మంగళవారం బోడుప్పల్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు రాపోలు రాములు, కార్పొరేషన్ అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి, కార్పొరేటర్లు వెంకటేష్ యాదవ్, కొత్త దుర్గమ్మలు మాట్లాడుతూ.. బోడుప్పల్ కార్పొరేషన్‌లో వక్ఫ్ భూమి సమస్యకు పరిష్కారం కోసం జేఏసీ పేరుతో ఉద్యమాలు చేస్తే ఏ రోజూ స్పందించని మల్లారెడ్డి నేడు ఎన్నికలు సమీపించడంతో వక్ఫ్ భూమికి పరిష్కారం రెండు రోజుల్లో అవుతుందని 7 వేలమంది కుటుంబాలను రోడ్డు పాలు చేసిన ఘనత జేఏసీ నాయకులది కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వజ్రేష్ యాదవ్ అనని మాటలను అన్నట్లుగా వీడియోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియా లో వైరల్ చేసి ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించాలని చూస్తున్నారని, మీరు చేసే చిల్లర చేష్టలను ప్రజలను గమనిస్తున్నారని అన్నారు.

జేఏసీని తాకట్టు పెట్టిన మాట వాస్తవం కాదా !

వక్ఫ్ భూమి సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతూ బోడుప్పల్‌లోని 7 వేల కుటుంబాలను అగం చేయవద్దని జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి ఆమరణ దీక్షలు చేసినప్పుడు మంత్రి మల్లారెడ్డి ఎందుకు స్పందించలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలోనే హడావుడిగా జేఏసీ నాయకులను ప్రగతి భవన్‌కు తీసుకునిపోయి రెండు రోజుల్లో రిజిస్ట్రేషన్లు చేస్తామని చెప్పి పది రోజులు అయినా ఎందుకు రిజిస్ట్రేషన్లు కాలేదో సమాధానం చెప్పాలని కోరారు. కార్పొరేటర్ స్వార్థ ప్రయోజనాల కోసం 7 వేల కుటుంబాలను బలిచేసి జేఏసీని ఎంతకు తాకట్టు పెట్టావో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు తోటకూర అజయ్ యాదవ్, కళ్యాణ్ బొమ్మకు, నాయకులు గందే విశ్వం, జెన్నా రాజు, తూర్పాటి యాదయ్య, అసర్ల బీరప్ప, ఫకీర్ హరినాథ్ రెడ్డి, ఎలగొని బాలరాజు గౌడ్, పడతం లోకేష్, చెంచల నర్సింగ్, దిలీప్‌రెడ్డి, తోటకూర రవీందర్‌లు పాల్గొన్నారు.

వజ్రేష్ యాదవ్ గెలుపు ఖాయం



- కాంగ్రెస్ శామీర్‌పేట మండల మహిళా అధ్యక్షురాలు నర్మద
- గడపగడకూ కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-శామీర్‌పేట

మేడ్చల్ నియోజకవర్గంలో ఎక్కడికెళ్లినా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ఈ ఎన్నికల్లో ఆయన గెలుపు ఖాయమని శామీర్‌పేట మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కోడూరి నర్మద అన్నారు. మంగళవారం ఆమె పార్టీ శ్రేణులతో కలిసి 12 గ్రామాలల్లో గడపగడకూ తిరిగి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్రంలో అవినీతి కుటుంబ పాలన సాగుతోందన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించి సాగనంపితేనే తెలంగాణకు విముక్తి లభిస్తుందని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌తోనే అవినీతి రహిత పాలన సాధ్యమని తెలిపారు. మేడ్చల్‌లో హస్తం గుర్తుకు ఓటేసి వజ్రేష్ యాదవ్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కటికెల శ్యామల, బొమ్మరాసిపేట ఎంపీటీసీ ఇందిరా, సుమిల, అనురాధ, సోని, లక్ష్మీ, జ్యోతి, కీర్తి, స్వాతి, నవనిత తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎన్ని డబ్బులు పంచినా ప్రజలు కాంగ్రెస్ వైపే ఉన్నారు



- కాంగ్రెస్ నేత రొండా మల్లారెడ్డి
- కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం
- గ్రామాల్లో యథేచ్ఛగా డబ్బు పంపిణీ

నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు ఓటుకు వెయ్యి, రెండు వేలు డబ్బులు పంచినా తీసుకుని కాంగ్రెస్‌కు ఓటేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లారెడ్డికి గుణపాఠం చెప్పడానికి ఓటర్లు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ నాయకులు రొండా మల్లారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మేడ్చల్‌లో మంత్రి మల్లారెడ్డి ఓడిపోతాననే భయంతో ప్రలోభాలకు తెరలేపాడని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన ప్రజలు మార్పు కోరుకుంటున్నారని మంత్రి మల్లారెడ్డిని నవంబర్ 3న ఇంటికి పంపించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఓడిపోతాననే భయంతోటే మంత్రి మల్లారెడ్డి ప్రజా వ్యతిరేకతను తగ్గించుకోవడానికి కిందిస్థాయి నాయకులు, మల్లారెడ్డి కళాశాల సిబ్బంది ద్వారా ఓటర్ లిస్ట్ దగ్గర పెట్టుకొని డబ్బులు పంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు గ్రామాల్లో పట్టపగలే డబ్బులు యథేచ్ఛగా పంపిణీ చేస్తుంటే ఎన్నికల అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మంత్రి మల్లారెడ్డికి ఓటమి భయం పట్టుకుందన్నారు. ఓటర్లు వెయ్యి, రెండు వేలకు ఓటు హక్కును అమ్ముకోవద్దని కోరారు. ఈ ఎన్నికలు నోట్ల కట్టలతో విర్రవీగుతున్న మంత్రి మల్లారెడ్డికి సామాన్యుడికి మధ్య పోటీని అభివర్ణించారు. గత ఐదేండ్లలో నియోజకవర్గంలో ఒక్క పని కూడా చేయలేదు కాబట్టే ఎన్నికలకు రెండు నెలల ముందు సొంత డబ్బుతో రోడ్లు, కుల సంఘాలు, ఆలయాల నిర్మాణానికి డబ్బులు ఇచ్చారని తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థి మల్లారెడ్డి చెప్పే మాటలకు చేసే పనులకు పొంతన ఉండదని ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మార్పు వైపు అడుగులు వేయాలని సూచించారు. సీఎం కేసీఆర్ కుటుంబ భజన తప్ప మరో పనిలేదన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించే దమ్ము నాయకుడు కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేష్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం రాష్ట్రంలో ఉంటుంది

నవతెలంగాణ-దుండిగల్

బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం తెలంగాణలోనే ఉంటుందని, కాంగ్రెస్, బీజేపీ పార్టీల అధిష్టానాలు ఢిల్లీలో ఉంటాయని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి గార్డెన్ హౌసింగ్ సొసైటీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించే నాయకులు ఎక్కడో ఢిల్లీలో కాదు, ప్రజల గుండెల్లో ఉండాలన్నారు. బీఆర్ఎస్ బాసులు ఎక్కడో ఢిల్లీలో లేరని, తెలంగాణలోని ప్రతి గల్లీలో ఉన్న ప్రజలే మా బాసులు అన్నారు. వారి అభివృద్ధియే మా అభివృద్ధి, వారి సంక్షేమమే మా సంక్షేమం అని తెలిపారు. మన బాధలు మన మధ్య ఉండే నాయకులకు తెలుస్తాయి కానీ ఢిల్లీలో ఉన్న వాళ్లకు ఏం తెలుస్తాయని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్, పార్టీ అధ్యక్షులు, వైస్ చైర్మెన్, వార్డ్ కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ అధ్యక్షులు, గార్డెన్ హౌసింగ్ సొసైటీ సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
బుధవారం | నవంబర్ 29, 2023 | www.navatelangana.com

అన్ని వర్గాలకు అండగా కేసీఆర్ సర్కారు

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

నవతెలంగాణ - జగద్గిరిగుట్ట

కేసీఆర్ సర్కార్ అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ శంభీపూర్ రాజు, బీఆర్ఎస్ అభ్యర్థి స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్‌లు అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీనగర్ ప్రాంతంలో రోడ్ షో నిర్వహించారు. డివిజన్‌లోని ఆయా ప్రాంతాల్లో అడుగడుగునా ప్రజలు జన నీరాజనాలు పలికారు. స్థానిక స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ యువ నాయకులు జల్దా లక్ష్మీనాద్ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు కారు గుర్తు బొమ్మను బహుకరించారు. రాష్ట్రంలో మళ్లీ రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని సీఎం కేసీఆర్ ముచ్చటగా మూడోసారి అధికార పీఠం ఎక్కనున్నారని ప్రజలు ధీమాతో ఉన్నారన్నారు. ఈ నెల30 వ తేదీన కారుగుర్తుపై ఓటేసి భారీమెజార్టీతో గెలపించాలని కోరారు.

పోలింగ్ కేంద్రాల్లో
మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్
- ఉప్పల్, మల్కాజిగిరి డీఆర్సీ కేంద్రం పరిశీలన



నవతెలంగాణ-సిటీబ్యూరో

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. ఉప్పల్ జవహర్‌లాల్‌నెహ్రూ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ, రామంతాపూర్, భవన్స్ వివేకానంద కాలేజీ, సైనిక్‌పురి, మల్కాజిగిరి, డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్‌రూం, పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం జిల్లా పరిధిలోని ఉప్పల్, మల్కాజిగిరి, పోలింగ్ డిస్ట్రిబ్యూషన్, స్ట్రాంగ్ రూమ్, రిటర్నింగ్ అధికారి కార్యాలయం, రిటర్నింగ్ అధికారులు అభిషేక్ అగస్త్య, రవి కిరణ్‌తో కలిసి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. డీఆర్సీ కేంద్రంలో ఉన్న వసతుల వివరాలను రిటర్నింగ్ అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు తప్పనిసరిగా కల్పించాలన్నారు. బూత్ లెవల్ అధికారుల సమన్వయంతో ర్యాంప్, మంచినీరు, విద్యుత్ సౌకర్యం, ఫర్నిచర్, టాయిలెట్లు తప్పనిసరిగా ఉండేలా క్షేత్రస్థాయిలో వసతులు కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ కోసం సరైన విద్యుత్ సౌకర్యం ఉండేలా చూడాలన్నారు. వసతులు కల్పించిన అనంతరం పూర్తి వసతులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సమయంలో పోలింగ్‌కు ఎలాంటి అవాంతరాలు జరగకుండా ముందస్తుగానే అన్ని రకాల ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. కలెక్టర్ వెంట రిటర్నింగ్ అధికారులు, ఏఈఆర్ఓ లు ఆయా శాఖల అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ సిబ్బంది విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి



- ఆ రోజు ఉదయం 5:30గంటలకే మాక్ పోలింగ్ చేయాలి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు తమ విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలని జాయింట్ కమిషనర్ మంగతాయారు తెలిపారు. మంగళవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఎన్నికల విధులు నిర్వహించే ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కమిషనర్ మంగతాయారు మాట్లాడుతూ... ప్రతి పోలింగ్ బూత్ లో ఒక ప్రిసైడింగ్ అధికారి, ముగ్గురు సహాయ అధికారులు ఉంటారని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులు పీ..ఓ డైరీ, ఫారం-17ఎ, 17సీ పరిశీలించి నమోదు చేయాలని తెలిపారు. పీ.ఓల వద్ద సంబంధిత పోలింగ్ స్టేషన్ ఓటర్ల జాబితా, ఏ.ఎస్.డి లిస్ట్ కలిగి ఉండాలని తెలిపారు. ఉదయం 5:30 గంటలకే పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోల్‌ను నిర్వహించాలని, 50 ఓట్లను వేసి వాటిని సీ.ఆర్.సీ ద్వారా క్లియర్ చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా వీ.వీ.ప్యాట్ స్లిప్‌లను భద్రపర్చాలని తెలిపారు. పోలింగ్ రోజు ఓటర్లు ఎపిక్ కార్డుతో పాటు భారత ఎన్నికల సంఘం సూచించిన వాటిలో ఏదైనా వెంటతీసుకుని రావాలని ఓటర్లకు సూచించారు. ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు 29న సంబంధిత డీ.ఆర్.సీ. సెంటర్లకు వెళ్లి ఈ.వీ.ఏంలను సేకరించుకొని నేరుగా పోలింగ్ కేంద్రానికి వెళ్లాలని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులు చెక్ లిస్ట్ ఆధారంగా క్రమపద్దతిలో తమ విధులను నిర్వహించాలని తెలిపారు.

డాక్యుమెంట్లు

1. ఆధార్ కార్డు
2. పోస్ట్ ఆఫీస్ లేదా బ్యాంక్ జారీచేసిన ఫోటోతో కూడిన పాస్ బుక్
3. కార్మిక మంత్రిత్వ శాఖ ద్వారా జారీచేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు
4. డ్రైవింగ్ లైసెన్స్
5. పాన్ కార్డు
6. ఆర్‌జీఐ ద్వారా జారీచేసిన స్మార్ట్ కార్డు
7. ఇడియన్ పాస్ పోర్టు
8. ఫోటోతో కూడిన పింఛన్ మంజూరు డాక్యుమెంట్
9. ఫోటోతో కూడిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం, పబ్లిక్ కంపెనీలు, ఉద్యోగ గుర్తింపు కార్డు
10. ఎం.ఎల్.ఏ, ఏం.పీ ఎమ్మెల్సీలు జారీచేసిన అధికార గుర్తింపు పత్రం.
11. దివ్యాంగుల గుర్తింపు కార్డు ఏదైనా ఒక గుర్తింపు కార్డులను వెంట తీసుకొని ఓటు హక్కు వినియోగించు కావాలని తెలిపారు.

కే.పీ వివేకానందను గెలిపించుకుందాం

- మేడ్చల్ జిల్లా డీ.ఎఫ్.సీ.ఎస్ చైర్మెన్ మన్నె రాజు

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ. వివేకానందను గెలపించుకుందామని మేడ్చల్ జిల్లా డీఎఫ్‌సీఎస్ చైర్మెన్ మన్నెరాజు అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా 130 సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీలో కేపీ వివేకానంద గెలుపు కోసం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. ప్రతి గల్లీ, ప్రతి బస్తీలలో తిరుగుతూ ఓటర్లతో మాట్లాడుతూ.. నవంబర్ 30న జరిగే ఎన్నికలలో ఓటర్లు మూడో నెంబర్ పై ఓటు వేసి ముచ్చటగా మూడోసారి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ గెలిపించాలని కోరారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు, బీఆర్ఎస్‌కు ఓటేస్తే సంక్షేమ పథకాలు అమలవు తాయన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, కారుగుర్తుకు ఓటేయాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో పలు కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు, బిఆర్ఎస్ కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి



- కాంగ్రెస్ యువ నాయకులు కే.పీ. విశాల్‌గౌడ్

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు కేపీ. విశాల్‌గౌడ్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 132 జీడిమెట్ల డివిజన్ యాదిరెడ్డిబండ, రంగారెడ్డి బండ, 131 సుభాష్‌నగర్ డివిజన్ భాగ్యలక్ష్మి కాలనీ, 127 రంగారెడ్డి నగర్ డివిజన్ గూడెన్‌మెట్, గురుమూర్తినగర్‌లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గురుమూర్తి నగర్ నుంచి బీజేపీ 127 డివిజన్ యువమోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, సాయి, నాని, పండు, శ్రీధర్, ప్రకాష్ తదితరులు విశాల్‌గౌడ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. కాంగ్రెస్ పరిశ్రమలు స్థాపించిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టి పేదవారికి ఉచిత వైద్యాన్ని అందించిందని తెలిపారు. రాజీవ్ గృహకల్ప, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి పేదలకు పంచిందన్నారు. ఎస్సీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లతో ఉపాధి కల్పించిందన్నారు. బీఆర్ఎస్ వాటి పేర్లు మార్చి దళిత బంధు, బీసీ బంధు, మైనారిటీ బంధు అని కొత్త పేర్లుపెట్టి ప్రజలను మోసం చేస్తోందన్నారు. రౌడీలను, కబ్జాదారుల ఆగడాలను అరికట్టాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలన్నారు. ఈ నెల 30వ తేదీన జరిగే శాసనసభ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటేసి కొలన్ హన్మంత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డినగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరిక శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గరిగె రమేష్, బుచ్చిరెడ్డి, కారెం ప్రకాష్, టి.శ్రీను, గురవారెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, శ్యామ్, పీటర్, మురళి, చిన్నమ్మ, లక్ష్మిరెడ్డి, లక్ష్మి, ప్రవీణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఔరేక్ దక్కా.. కేసీఆర్ పక్కా..



- కార్పొరేటర్ కొలుకుల జగన్
- గులాబీ సంద్రంగా మారిన జగద్గిరిగుట్ట

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఔరేక్ దక్కా.. కేసీఆర్ పక్కా.. అని తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. చివరి రోజు ప్రచారం కార్యక్రమంలో భాగంగా మంగళవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో పురవీధులలో భారీ ర్యాలీ నిర్వహిస్తూ ప్రచారంలో జోరు పెంచారు. జగద్గిరిగుట్ట పరిసర ప్రాంతాలు గులాబీ మయంగా మారింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజాక్షేత్రంలో జరిగే ఎన్నికల యుద్ధంలో సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రంలో అత్యధిక సీట్లు సాధించి ముచ్చటగా మూడోసారి అధికార పీఠాన్ని దక్కించుకుంటామన్నారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేవిధంగా పూర్తి బాధ్యత తీసుకొని న్యాయం చేస్తామన్నారు. ప్రజలు అధైర్య పడవద్దని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు రుద్ర అశోక్, యూత్ నాయకులు కొలుకుల జైహింద్, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లగోపుల బాబు గౌడ్, సీనియర్ నాయకులు ఓరుగంటి కృష్ణ గౌడ్, సయ్యద్ రషీద్, ఎత్తారి మారయ్య, వేణు యాదవ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఇందిరా గౌడ్, తదితరులున్నారు.

వైన్స్, బార్లు తెరిస్తే కఠిన చర్యలు : ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాసరావు



నవతెలంగాణ - చైతన్యపురి

తెలంగాణ సాధారణ ఎన్నికల సందర్భంగా వైన్స్, బార్లు, కల్లు దుకాణాలను బంద్ చేయించామని, ఎవరైనా నిబంధనలను ఉల్లంగించి తెరిస్తే కఠిన చర్యలు తప్పవని సరూర్ నగర్ ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జి.శ్రీనివాసరావు హెచ్చరించారు. ఎన్నికల నియమావళి, రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ డేవిడ్ రవికాంత్ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఏ.చంద్రయ్య సూచనల మేరకు సరూర్ నగర్ ఎక్సైజ్ సూపరిండెంట్ టి.రవీందర్రావు నేతృత్వంలో సరూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ అధికారులు, సిబ్బంది అన్ని వైన్స్ షాపులు, బార్లు, కల్లు దుకాణాలకు మంగళవారం సాయంత్రం 5గంటలకల్లా బంద్ చేయించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ వైన్స్ షాపులు, బార్లు, కల్లు దుకాణాలు ఈ నెల 30న పోలింగ్ ముగిశాక తెరవబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సబ్ ఇన్ స్పెక్టర్లు ముజాహిద్, ఎండీ ఇబ్రహీం పాష, సమజ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓట్లు అభ్యర్థించే అర్హత తనకే ఉంది : సుధీర్ రెడ్డి



నవతెలంగాణ - వనస్థలిపురం

కమ్మ సామాజిక వర్గ ఓట్లను అభ్యర్థించే అర్హత100% తనకే ఉందని ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. కమ్మ సామాజిక వర్గ ఆత్మీయ సమ్మేళనాన్ని బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీపురం ఎస్.ఎం.ఆర్ ఫంక్షన్ హాల్ నందు గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అనిల్ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుధీర్ రెడ్డి, ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తనకు రాజకీయ పునర్జన్మను ఇచ్చింది చంద్రబాబు అని, ఇదే విషయం కేవలం ఎలక్షన్స్‌ల కోసం మాత్రమే కాదు, గతంలో జరిగిన మన ఆత్మీయ సమావేశంలో కూడా తెలియజేసిన విషయం అని గుర్తుచేశారు. ఎన్నో ఏండ్లుగా ఒక ల్యాండ్ మార్క్‌గా ఉన్న మన వనస్థలిపురం పనామా చౌరస్తాను ఎన్.టీ.ఆర్.చౌరస్తాగా మార్చి చరిత్రలో నిలిచి పోయే ఒక చరిత్రక ఘట్టంను ఆవిష్కరించడంలో తన పాత్రను తెలియజేశారు. చంద్రబాబు విషయంలో కూడా తానే ముందు ఉండి నిరసన కార్యక్రమాలలో మన కమ్మ సామాజిక వర్గంతో పాల్గొన్న విషయాన్ని కూడా గుర్తుచేశారు. అలాగే రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీని నిండా ముంచి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారని విమర్శించారు. మరోసారి అసెంబ్లీకి పంపి మన ఎల్బీనగర్ నియోజకవర్గ అభివృద్ధిని కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో కోవి కొండల్ రావు, సాంబయ్య, కొమ్మి హరిబాబు, జగన్ మోహన్ రావు, పలువురు కమ్మ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీ పార్టీల మాటలు నమ్మొద్దు

నవతెలంగాణ - చైతన్యపురి



కాంగ్రెస్, బీజేపీ పార్టీల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని తెలంగాణ జన జాగృతి ఫోరం అధ్యక్షురాలు కోటగిరి ఉషారాణి అన్నారు. దివ్యాంగుల కాలనీ, వీరన్న గుట్టలో ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ రెడ్డికి మద్దతుగా మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. ఈ ఎన్నికల్లో మరోసారి భారీ మెజార్టీతో సుధీర్‌రెడ్డిని గెలిపించుకుందామని కార్యకర్తలు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాయమ్మ, మణెమ్మ, రజిత, సునీత, కళమ్మ, జంగమ్మ, మంగమ్మ, యాదమ్మ, మాధవి, లక్ష్మీ, లావణ్య, సునీత, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - వనస్థలిపురం



ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని గెలిపించాలని బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ కోరారు. డివిజన్‌లోని అఖిలాండేశ్వరి నగర్, స్నేహమై నగర్‌లో మంగళవారం ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ ప్రచారంలో కాలనీ అధ్యక్షుడు రామాంజనేలు, మాజీ అధ్యక్షుడు సోమేశ్వర రావు, నాయకులు ముద్దగౌని సుమన్ గౌడ్ , ఉమాకాంత్, జగన్మోహ, సంతోష్ గౌడ్ , పద్మ నాయి, స్వప్న, అమృత, రేవతి,సత్య, వాణీ, కవిత తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి సుధీర్ రెడ్డి నివాళి

నవతెలంగాణ - హయత్ నగర్

మహాత్మా జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని మన్సూరాబాద్‌లోని జ్యోతిరావు పూలే విగ్రహానికి ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ఎల్బీనగర్ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ లు పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవభారత నిర్మాణానికి నాంది పలికిన గొప్ప నాయకుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. 150 ఏండ్ల కిందట స్త్రీ విద్య కోసం ఆలోచించిన అపర మేధావి అని కొనియాడారు.



సుధీర్ రెడ్డి గెలుపును ఎవరూ ఆపలేరు

నవతెలంగాణ - సంతోష్ నగర్

ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గెలుపును ఎవరూ ఆపలేరని ఎల్బీనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ అన్నారు. కర్మాన్‌ఘాట్ హనుమాన్ దేవస్థానం చైర్మన్ నల్ల రఘుమారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం చంపాపేట డివిజన్‌లో నిర్వహించిన మహా పాదయాత్రకు రామ్మోహన్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి సుధీరన్నను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో చంపాపేట డివిజన్ పార్టీ అధ్యక్షులు ముడుపు రాజిరెడ్డి, బసిగూడెం జంగా రెడ్డి, సుంకోజు కృష్ణామాచారి, వింజమూరి రాఘావా చారి, రవి ముదిరాజ్ , మెట్టు వెంకట రెడ్డి, బీసుకుంట్ల సతీష్ గౌడ్, కొత్తపేట ప్రభాకర్ పాల్గొన్నారు.



ఎల్బీనగర్‌లో కాంగ్రెస్‌కు పట్టం కట్టాలి : మధుయాష్కీ గౌడ్



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని ఆ పార్టీ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ అని కోరారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్బీనగర్‌లో పుట్టి పెరిగిన తనను ఆశీర్వదించి, అసెంబ్లీకి పంపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎలాంటి కబ్జాలు, అక్రమ కేసులు ఉండవని.. ప్రజలు స్వేచ్ఛగా ఉండడానికి కావాల్సిన విధంగా ఎల్బీనగర్‌ను తీర్చి దిద్దుతా అని భరోసా ఇచ్చారు. ఎల్బీనగర్‌లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసి యువతకు నాణ్యమైన విద్యను అందించి, ఇతర దేశాలకు పంపించే బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. తెలంగాణ భవిష్యత్ కోసం ఈ ఎన్నికల్లో ప్రజా, రైతు సంఘాలు, సిపిఐ, టీజేఎస్ కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేస్తున్నాయని తెలిపారు. ఎంఐఎం, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి కాంగ్రెస్‌ను ఓడించడానికి కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు.

మార్పు కోరుకుంటున్న ప్రజలు..

సీపీఐ రాష్ట్ర నాయకులు పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అందుకనే కాంగ్రెస్‌తో కలిసి తాము ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని, వాటిని అమలు జరిపించే బాధ్యత సీపీఐ తీసుకుంటుందని అని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సునామీ రాబోతుందని జోష్యం చెప్పారు. మునుగోడులో బీజేపీని ఓడించడం కోసమే బీఆర్ఎస్‌తో కలిసి పని చేశామని గుర్తుచేశారు. దేశంలో బీజేపీని ఓడించడం కోసం కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుంటున్నామని తెలిపారు. కవిత లిక్కర్ కేసుతోనే కేసీఆర్ బీజేపీతో కలిసి పోయారని ఆరోపించారు. అందుకే బీఆర్ఎస్‌కు దూరంగా ఉన్నామని చెప్పారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు జక్కిడు ప్రభాకర్ రెడ్డి, వజీర్ ప్రకాష్ గౌడ్, మిద్దెల జితేందర్, రాజశేఖర్ రెడ్డి, సామ రామ్మోహన్ రెడ్డి, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- సంతోష్ నగర్

ఎల్బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ గెలిపించాలని కోరుతూ చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి మంగళవారం చంపాపేట్ డివిజన్‌లో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. ఇందిరమ్మ రాజ్యం వస్తేనే తెలంగాణ బాగుపడుతుందన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి, మధుయాష్కీని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో మిద్దెల జితేందర్, జిట్టా సురేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, గోపాల్ ముదిరాజ్, బద్రీనాథ్, రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం- చార్మినార్
బుధవారం | నవంబర్ 29, 2023 | www.navatelangana.com

ఉద్యమ నేత వెంకటేశ్వర్ రావు మృతి



నవతెలంగాణ - ఎల్బీనగర్

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ ఫౌండర్ సభ్యుడు, ఎల్బీనగర్ సీనియర్ నేత పీచర వెంకటేశ్వర్ రావు మంగళవారం మృతి చెందాడు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనకు అర్ధరాత్రి ఒక్కసారిగా గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన పార్థీవ దేహానికి నేడు 10 గంటలకు అల్వాల్ లో అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

మలక్‌పేట్‌ను రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతా

• కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ నవతెలంగాణతో ముఖాముఖీ



నవతెలంగాణ - ఎల్బీనగర్

ప్రజా సేవ చేయాలని మలక్‌పేట్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేస్తూ, ఎంఐఎంను బలంగా ఎదుర్కొంటూ..తెలంగాణ రాష్టంలో తొలిసారిగా రాజకీయ అరంగేట్రం చేసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న షేక్ అక్బర్‌తో నవతెలంగాణ మంగళవారం ముఖాముఖీ నిర్వహించింది.

మీరు రాజకీయాలలోకి ఎందుకు వచ్చారు..? మీ లక్ష్యం ఏంటీ?

అక్బర్ : సమాజం బాగుండాలంటే మేధావులు, యువత, విద్యావంతులు రాజకీయాల్లోకి రావాలి. అందుకే సమాజ సేవ కోసం రాజకీయాల్లోకి వచ్చాను. అందుకే చట్ట సభలోనికి రావాలి అనుకున్నాను. నేను చిన్ననాటి నుంచి కాంగ్రెస్ కార్యకర్తను, హైదరాబాద్ నిజాంలో డిగ్రీ, ఏవీ కాలేజీల్లో ఎంబీఏ పూర్తి చేశాను. నేను చదువుకునే సమయంలో మలక్‌పేట్‌లోనే ఉన్నాను. చదువు తరువాత బ్యాంకులో పని చేశాను. కష్టపడి అతి తక్కువ సమయంలోనే రిజినల్ మేనేజర్ స్థాయికి ఎదిగాను, నేను ఒక్కడిని బాగుండడమే కాదు.. నాతో పాటు పది మంది బాగుండాలని వ్యాపారంలో అడుగు పెట్టి విజయం సాధించాను. బంగారు తెలంగాణలో ఇంకా పేదరికం ఉంది. పేదరికం లేని సమాజం కావాలి అన్నదే నా లక్ష్యం. మధ్య తరగతి నుంచి వచ్చిన నాకు ప్రజల కష్ట సుఖాలు తెలుసు. మధ్యతరగతి ప్రజల అభ్యున్నతి జరగాలంటే సరైన పథకాలు రావాలి. చట్టసభలలో పేదల, మధ్యతరగతి ప్రజల కోసం నిధులు కేటాయించాలి. చట్టసభలలో ఉండడం వల్ల అన్ని కులాలకు బడ్జెట్ లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తాను. మలక్ పేట్ నియోజక వర్గానికి ప్రత్యేకంగా నిధులు తీసుకొచ్చి ఆదర్శంగా తీర్చిదిద్దుతాను. కాంగ్రెస్ పార్టీ నాకు ఈ అవకాశమిచ్చింది. అందుకే మలక్ పేట్ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నాను.

నియోజకవర్గానికి మీరు కొత్త.. పార్టీ క్యాడర్ మీకు పనిచేస్తుందా?

అక్బర్ : కాంగ్రెస్ పార్టీకి బలమైన క్యాడర్ ఉంది. వారంతా పనిచేస్తున్నారు. మలక్‌పేట్ గతంలో కాంగ్రెస్ పార్టీకి అడ్డా. పాత, కొత్త వారందరూ పనిచేస్తున్నారు. రాష్ట్రంలో అలాగే మలక్‌పేట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభంజనం రాబోతుంది.

మీకు ఎవరితో పోటీ ఉందనుకుంటున్నారు..? మైనార్టీల ఓట్లు ఈ సారి ఎటు వైపు అనుకుంటున్నారు.?

అక్బర్ : ఇక్కడ మాకు ఎంఐఎంతోనే పోటీ. ఈ సారి మైనార్టీలందరూ వన్‌సైడ్‌గా కాంగ్రెస్ వైపు ఉన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు ఎంఐఎం పార్టీ దోస్తీ పార్టీలు. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించారు. బీజేపీ, బీఆర్ఎస్‌కు ఓట్లు వేస్తే అది ఎంఐఎంకు వేసినట్లేననే విషయాన్ని కూడా ప్రజలు గుర్తించారు. మైనార్టీలు, హిందువులు అనే తేడా లేకుండా అందరూ కాంగ్రెస్ వైపే ఉన్నారు. రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. అదే విధంగా మలక్‌పేట్ ప్రజలు, ముఖ్యంగా యువత మార్పు కోరుకుంటున్నారు.

నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలు గుర్తించారు..? మీరు అధికారంలోకి వస్తే ఏం చేస్తారు..?

అక్బర్ : కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి ఇప్పటికీ కనిపిస్తుంది. ఎంఐఎం ఎమ్మెల్యే బలాల చేసిన అభివృద్ధి ఏమి లేదు. మలక్‌పేట్‌లో విద్య, వైద్య రంగాలు, యువతకు ఉపాధి కల్పించడంతో పాటు ప్రతి కాలనీ, బస్తీలలో మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తాం. గుండాయిజం, రౌడీయిజం, కబ్జాలు ఉండవు. నీతి, నిజాయితీతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తాం. మలక్‌పేట నియోజకవర్గ ప్రజల అభ్యున్నతికి నిరంతరం తోడ్పాటునందిస్తూ అందరీవాడిగా మలక్‌పేట్ ప్రజల గుండెలో సుస్థిర స్థానం సంపాదించుకుంటాను. నిత్యం ప్రజల మధ్య ఉండి, ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిస్కారం కోసం కృషి చేస్తాను. కాంగ్రెస్ అధికారంలోనికి రాగానే మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, మహిళలకు రూ.500కే గ్యాస్ సీలిండర్ ఇస్తాం. యువతకు చదువుకొనే విధంగా అవకాశం, రూ.5లక్షల ఋణం అందిస్తాం. కూలీలకు ఉపాధి కల్పిస్తాం.



రైతు బాంధవుడు కేసీఆర్ : మంచిరెడ్డి కిషన్ రెడ్డి

నవతెలంగాణ - తుర్కయంజాల్

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ అని ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మగూడ గ్రామంలో మంగళవారం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కో ఆప్షన్ సభ్యులు కాకుమాను మరియమ్మ చిన్నయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మంచిరెడ్డి మాట్లాడారు. ఈ ఎన్నికల్లో అవినీతి, వసూళ్లకు పాల్పడే వారికి బుద్ధి చెప్పాలని కోరారు. మరోసారి తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే..మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో నీళ్లు లేక ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారని, నేడు కేసీఆర్ దయ వలన ఇంటింటికీ మంచినీరు అందుతుందని హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజకీయ లబ్ది కోసం రైతు బంధు ఆపించారని , రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ అని మండిపడ్డారు. వసూలు చేసే అలవాటు కాంగ్రెస్ అభ్యర్థిది అని, ఆ పదం తన డిక్షనరీలోనే లేదని అన్నారు. దేశంలోనే అత్యధిక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ అని కొనియాడారు. ఎంకేఆర్ ఫౌండేషన్ ద్వారా వేల మంది నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగం వచ్చేలా కృషి చేశామని అన్నారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి, తనను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య రైతు బంధు జిల్లా అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, కౌన్సిలర్ నారని కవిత శేఖర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు పోరెడ్డి నర్సింహా రెడ్డి, బ్యాంక్ డైరెక్టర్‌లు జక్క రాంరెడ్డి, సామ సంజీవ రెడ్డి, సీనియర్ నాయకులు కందాడ లక్ష్మారెడ్డి, గుర్రం చంద్రశేఖర్ రెడ్డి, పోలిశెట్టి ప్రేమ్ కుమార్, గుండ్ల రాజిరెడ్డి, ఆరోగ్యరెడ్డి, చందు తదితరులు పాల్గొన్నారు.

పెద్ద అంబర్‌పేటలో ర్యాలీ..

నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్

ఎన్నికల ప్రచారానికి మంగళవారం చివరి రోజు కావడంతో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దండెం రామ్ రెడ్డి ఆధ్వర్యంలో వేలాది మంది కార్యకర్తలు పెద్ద అంబర్ పేటలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దండెం రామిరెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మంచిరెడ్డి కిషన్ రెడ్డి అని, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారని కొనియాడారు. ఈ ఎన్నికల్లో మరోసారి అభివృద్ధిని స్వాగతిస్తూ కారు గుర్తుకు ఓటేసి, మంచిరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ ర్యాలీలో మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్స్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యూవర్ డీఎం..



నవతెలంగాణ - హయత్ నగర్

ఆర్టీసీ ప్రయాణికుల నుండి సలహాలు, సూచనలు, ఆర్టీసీ బస్సు డ్రైవర్లు, కండక్టర్ల వలన సమస్యలు కోసం హయత్ నగర్-1 డిపో నుండి డయల్ యూవర్ డీఎం కార్యక్రమం నేడు ఉంటుందని ఆ డిపో మేనేజర్ విజయ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాల కోసం 9959226138ను సంప్రదించాలని కోరారు.

సమిష్టి కృషితోనే నష్టాలు తగ్గించుకోగలిగాం

• డిపో మేనేజర్ రమేష్





నవతెలంగాణ - నాగోల్

ఉద్యోగులంతా కలిసి చేసిన సమిష్టి కృషితో బండ్ల గూడ డిపోలోని నష్టాలను తగ్గించుకోగలిగామని డిపో మేనేజర్ రమేష్ తెలిపారు. డిపోలోని ఉద్యోగులు వివిధ రంగాలలో కనబరిచిన ప్రతిభను గుర్తించిన అధికారులు.. మంగళవారం వారికి ప్రగతి చక్రం ప్రతిభ పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిపోకు అత్యధికంగా ఆదాయాన్ని తెచ్చి పెట్టిన కండక్టర్లకు, ఇంధనం పొదుపు చేసిన డ్రైవర్లకు ప్రశంస పత్రాలను, నగదు ప్రోత్సహాకాలను అందజేసినట్లు తెలిపారు. ఉద్యోగులంతా ఇలాగే సమిష్టిగా కలిసి పనిచేస్తూ డిపోను మరింత లాభాల బాటలో నడిపించేందుకు కృషి చేయాలని కోరాఉ. వీరిని ఆదర్శంగా తీసుకొని మిగతా ఉద్యోగులు కూడా డిపోలోని నష్టాల నివారణలో భాగస్వాములై ప్రోత్సాహకాలను అందుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో అధికారులు శాలిని, బాలయోగేశ్వరి ఇతర ఉద్యోగులు, డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతీ ఓటరు పోలింగ్ కేంద్రానికి వచ్చేలా చేస్తాం

- నేటి నుండి 144 సెక్షన్ అమలు

- ఎల్బీనగర్ జోన్ డిప్యూటీ కమిషనర్ సాయిశ్రీ



నవతెలంగాణ - హయత్ నగర్

ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతీ ఓటరు పోలింగ్ కేంద్రానికి వచ్చేలా చేస్తామని ఎల్బీనగర్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సాయిశ్రీ అన్నారు. మంగళవారం ఆమె నవతెలంగాణతో మాట్లాడుతూ ఎల్బీనగర్ జోన్‌లో మొత్తం ఎనిమిది పోలీస్ స్టేషన్‌లు ఉన్నాయని, ఎల్బీనగర్, ఇబ్రాహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాల పరిధిలో 376 పోలింగ్ లొకేషన్లు, 967 పోలింగ్ బూత్ లు ఓటర్లకు అందుబాటులో ఉన్నాయన్నారు. 49 పోలింగ్ లొకేషన్లు, 156 పోలింగ్ బూత్‌లు సమస్యాత్మకంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఎక్కడ అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసేందుకు పారామిలీటరీ బలగాలు 394మంది, అదనపు బలగాలు 400మంది సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. నేటి నుంచి డిసెంబర్ 1వ తేదీ ఉదయం 6గంటల వరకు 144సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఎక్కడైనా మద్యం, డబ్బులు, మత్తు పదార్థాలు సరఫరా చేసినట్లు సమాచారం ఉంటే 100కు లేదా రాచకొండ వాట్సాప్ 8712662111కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధి చేశా..ఆశీర్వదించండి : సబితమ్మ





నవతెలంగాణ - బడంగ్ పేట్

సీఎం కేసీఆర్ నాయకత్వంలో రూ.కోట్లాది ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టానని, ఈ ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి, విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కోరారు. మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో జల్ పల్లి, శ్రీరాం కాలనీలలో మంగళవారం నిర్వహించిన ప్రచారంలో ఆమె మాట్లాడారు. మహేశ్వరం అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. నియోజకవర్గంలో మరింత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరగాలంటే..కారు గుర్తుకు ఓటేసి, తనను అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కౌన్సిలర్లు పల్లపు శంకర్, కే.లక్ష్మీనారాయణ, భాషమ్మ, మాజీ ఎంపీటీసీ జనార్దన్, షేక్ పమీద అఫ్జల్, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సబితమ్మ గెలవడం ఖాయం : పటేల్ సునీత రెడ్డి

నవతెలంగాణ - చైతన్యపురి

మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని నియోజకవర్గం ఆ పార్టీ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్కే పురం డివిజన్‌లోని వాసవి కాలనీలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. అభివృద్ధి కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటేసి, సబిత ఇంద్రారెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పటేల్ నిఖిల్ రెడ్డి, జహీర, సోనీ పాల్గొన్నారు.

నవతెలంగాణ - చైతన్యపురి

మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి, విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డికి మద్దతుగా ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా మంగళవారం ఆర్కేపురం డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో సబిత ఇంద్రారెడ్డి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ రమేష్ గుప్తా, రామ్ నర్సింహగౌడ్, పొద్దుటూరు శ్రీనివాస్ గుప్త, శ్యాంసుందర్, స్వప్న రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





సబితమ్మను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం : మాజీ అధ్యక్షుడు శ్యాం గుప్తా

నవతెలంగాణ - చైతన్యపురి

మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి, విద్యా శాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఆర్కేపురం డివిజన్ యూత్ వింగ్ మాజీ అధ్యక్షుడు శ్యాంసుందర్ గుప్తా అన్నారు. మంగళవారం చివరి రోజు ప్రచారంలో భాగంగా ఆర్కేపురం డివిజన్‌లో శ్యామ్ సుందర్ గుప్త ఆధ్వర్యంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో సబితమ్మ చేసిన అభివృద్ధిని చూసి ప్రజలే గెలిపించుకుంటారని ఆశాభావం వక్తం చేశారు. నియోజకవర్గంలో అభివృద్ధి కొనసాగాలంటే.. బీఆర్ఎస్ మరోసారి గెలిపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ప్రెసిడెంట్ రహీం, సంతోష్, శ్రీనాథ్ యాదవ్, నాని, కపిల్ దేవ్ పగడాల దీపక్, నరేందర్ నాయక్, లోకి, హరీశ్ యాదవ్,, మహేష్, హరీష్ ముదిరాజ్ చింటు తదితరులు పాల్గొన్నారు.



మలక్‌పేట్‌లో కాంగ్రెస్‌దే విజయం

• అభ్యర్థి షేక్ అక్బర్

నవతెలంగాణ - ఎల్బీనగర్

మలక్‌పేట్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌దే విజయం అని ఆ పార్టీ అభ్యర్థి షేక్ అక్బర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం చౌని, ఆజంపురా, ఓల్డ్‌మలక్‌పేట్, అక్బర్‌బాగ్, సైదాబాద్, మూసారాంబాగ్ డివిజన్లలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం మూసారాంబాగ్ ఎస్‌బీహెచ్ కాలనీ చౌరస్తాలో భారీ బహిరంగ సభలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి అక్బర్ మాట్లాడారు. మలక్‌పేట్ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, ప్రజలకు పారదర్శకమైన పాలన కాంగ్రెస్ పార్టీ అందిస్తుందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ఓటేస్తే అది ఎంఐఎంకు వేసినట్లేనని, సత్యాన్ని గ్రహించి మీ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. నియోజకవర్గాన్ని విద్య, వైద్య, ఉపాధి రంగాలలో అభివృద్ధి చేయడంతో పాటు ప్రతి కాలనీ, బస్తీలలో సరైన మౌలిక వసతులు కల్పించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందన్నారు. ఈ ఎన్నికల్లో షేక్ అక్బర్‌ను ఆశీర్వదించి, అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు విజయసింహారెడ్డి కోరారు. ఎంఐఎం, బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందాలు అందరికీ తెలుసని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు ఓట్లు చీల్చి ఎంఐఎంను గెలిపించేందుకు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. మలక్‌పేట్ ప్రజలు ఎంఐఎంను ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలనే నిర్ణయానికి వచ్చారని జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో నాయకులు బాలకృష్ణయాదవ్, గంట కృష్ణ, లింగాల శ్రీనివాస్‌గౌడ్, బద్దం సురేందర్ రెడ్డి, పోలం రవియాదవ్ పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి
60 గజాలు ఇస్తాను



• మహేశ్వరం బీఎస్పీ అభ్యర్థి కొత్త మనోహర్ రెడ్డి

నవతెలంగాణ - మీర్ పేట్

ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే మహేశ్వరం నియోజకవర్గంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి 60 గజాల స్థలం ఇస్తానని ఆ నియోజకవర్గ బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త మనోహర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు హనుమాన్ ఆలయం ఎదుట మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహేశ్వరం నియోజకవర్గంలో ప్రతీ నిరుపేద కుటుంబానికి 60 గజాల స్థలం ఇస్తానని మీడియా ముఖంగా బాండ్ పేపర్ ద్వారా హామీ ఇస్తున్నానని తెలిపారు. నియోజకవర్గంలో నిరుద్యోగ యువతీ యువకులకు ప్రయివేట్ కంపెనీలో లక్ష ఉద్యోగాలు, ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్‌లు స్థానికులకే ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. మీర్ పేట్, బడంగ్ పేట్ మున్సిపాలిటీలలో ఇంటి టాక్స్ తగ్గించడానికి, ఎన్టీఆర్ నగర్ వాసులకు పట్టాలు ఇప్పించడానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.



సామ రంగారెడ్డిని గెలిపించాలని బైక్ ర్యాలీ





నవతెలంగాణ -వనస్థలిపురం

ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డికి మద్దతుగా వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారం ముగింపులో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్‌లో బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచారంలో కొత్త రవీంద్ర గౌడ్, నీళ్ల అంజన్ కుమార్ గౌడ్, నూతి శ్రీనివాస్, చిన్న యాదవ్, శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ అక్రమ పాలనను గద్దె దింపుదాం'

నవతెలంగాణ - హయత్ నగర్

ఎల్బీనగర్‌లో బీఆర్ఎస్ అక్రమ పాలనను గద్దె దింపుదామని జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహా రెడ్డి ఓటర్లను కోరారు. మన్సూరాబాద్ డివిజన్ లో బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డిని గెలిపిద్దాం అంటూ కార్యకర్తలతో కలిసి మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ అమూల్యమైన ఓటును కమలం పువ్వు గుర్తుకు వేసి, సామ రంగారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో ఆయా కాలనీ వాసులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మీలో ఒక్కడిగా అవకాశం ఇవ్వండి..

- ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి

నవతెలంగాణ - ఎల్బీనగర్

16 ఏండ్లుగా మీలో ఒక్కడినై, ఎలాంటి పదవి లేకున్నా ప్రజాసేవలో ఉన్న తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం చంపాపేట డివిజన్‌లో పాదయాత్ర, గడ్డిఅన్నారం, కొత్తపేట డివిజన్‌లలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబ, నిరంకుశ, నియంతృత్వ, గడీల పాలనను ఓటుతోనే తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ పదేండ్ల కాలంలో పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని దరిద్రపు పాలన కేసీఆర్‌ది అని మండిపడ్డారు. ఇప్పటికే అప్పుల కుప్ప, మాఫియాల కేంద్రంగా మారిన తెలంగాణలో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తే మరింత అధోగతి పాలవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలంతా ఈ విషయాలను గమనించి మంచి మార్పు కోసం బీజేపీని గెలిపించాలని కోరారు.





13

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

HMDA

బుధవారం | నవంబర్ 29, 2023 | www.navatelangana.com

ప్రచారం సమాప్తం..

- ప్రచారం సమాప్తం..
- మూగబోయిన మైకులు, డప్పు చప్పులు
- అమల్లోకి ఎన్నికల అంక్షలు
- 30న పోలింగ్..డిసెంబర్ 3న కౌంటింగ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికల ప్రచారం సమాప్తం. గడిచిన మూడు నెలలుగా గ్రేటర్ పరిధిలోని 24 నియో జకవర్గాల్లో ప్రతి బస్తీ, కాలనీలలో అన్ని పార్టీలు వివిధ రూపాల్లో తమ ఎన్నికల ప్రచారంతో హెూరెత్తించాయి. మైకులు సందడి, డప్పు చప్పులు, ప్రచార రథాలు, కళాకారుల ఆట పాటలతో ఆయా పార్టీల అభ్యర్థులు గెలుపు లక్ష్యంగా ప్రచారం నిర్వహించారు. మంగళ వారం సాయంత్రం 5గంటల నుంచి ఎన్నికల ఆంక్షలు అమలులోకి వచ్చాయి. దీంతో నగర వీధులు ఒక్కసారిగా మూగబోయాయి. ఇదిలావుంటే సంక్షేమ పథకాలు తమ పదేండ్ల అభివృద్ధే నినాదంగా అధికార పార్టీ బీఆర్ఎస్ బరిలోకి దిగ గా.. బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ ఓటమే లక్ష్యంతో పాటు కుటుంబ పాలనకు వ్యతిరేకంగా కాం గ్రెస్, సీపీఐ(ఎం), బీజేపీ, ఇతర పార్టీలు ప్రచా రం సాగించాయి. డబ్బు, మత రాజకీయలను ఓడించండి.. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సీపీఐ(ఎం), ఆ పార్టీ అభ్యర్థులను ఈ ఎన్నికల్లో గెలిపించాలనే నినాదంతో సీపీఐ (ఎం) ముందుకొచ్చింది. ఇతర పార్టీలు సైతం తమదైన శైలిలో ప్రచారాన్ని కొనసాగించాయి.

విమర్శలు..ప్రతి విమర్శలతో ప్రచారం

ఇదిలావుంటే ఓటర్లను ఆకర్షించేందుకు ఒక్కో పార్టీ ఒక్కో విధంగా ప్రచారాన్ని నిర్వహి ంచాయి.



ఇందులో అధికార పార్టీ బీఆర్ఎస్ నుంచి కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు మొత్తం ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ కూడా ప్రచా రంలో వ్యూహాత్మకంగా వ్యవహరించింది. కాం గ్రెస్ పార్టీ తమ అభ్యర్థుల గెలుపు కోసం రాహు ల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గే, కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం శివ కుమార్, ఇతర మంత్రులతో పాటు ఇతర ముఖ్యనేతలతో ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా సీపీఐ, టీజేఎస్ అధ్యక్షులు కోదండరాం సైతం కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. సీపీఐ(ఎం) ముషీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.దశరథ్ గెలుపు కోసం ఆ పార్టీ కేంద్ర పోలి ట్ బ్యూరో సభ్యులుబి.వి.రాఘవులు, సుభాషిని అలీ, కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.వీరయ్య, డిజి.నర సింహారావు, ఇతర ముఖ్య నాయకులుతో పాటు నగర నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. అలాగే బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్‌షా, యోగి అధిత్యనాథ్, ఇతర కేంద్రమంత్రులు, ఇతర రాష్ట్రాల మం త్రులు సైతం ప్రచారం చేపట్టారు. ఇలా మొ త్తంగా అన్నీ పార్టీలు విమర్శలు, ప్రతివిమ ర్శలతో తమ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించా యి. ఈ నేపథ్యంలో అసలు యుద్ధానికి తేర లేచింది. ఈ నెల 30న పోలింగ్, డిసెంబర్ 3న కౌంటింగ్ జరగనుంది. దీంతో రాష్ట్రంలోని ప్ర ధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ, బీజేపీ, ఎంఐఎం, బీఎస్పీ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థుల భవిష్యత్తు ఎంటో తేలిపోనుంది. అలాగే ఏ పార్టీ అధికారంలోకి వ స్తుందనే విషయం డిసెంబర్ 3న తెలియనుం ది. ఇదిలావుంటే పోలింగ్‌తో పాటు కౌంటింగ్ కోసం ఈసీ అన్ని జాగ్రత్తలు తీసుకుంది. హైద రాబాద్ జిల్లాలో జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్, డిప్యూటీ డీఈవో, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, ప్రశాంతమైన వాతవారణంలో ప్రజలు వారి ఓటు హక్కును వినియోగించుకోనే విధంగా భద్రత ఏర్పాట్లు పూర్తిచేశామని నగర పరిధిలోని మూడు కమిషనరేట్ల పోలీసు ఉన్నతాధికారలు తెలియజేశారు.

బిఆర్ఎస్ పార్టీకి వీడ్కోలు పలికి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందాం

కొలను శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డికి మద్దతు గా సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు ప్రతిరోజు విస్తృతంగా పాదయాత్ర, ఇంటింటి ఇంటింటి ప్రచారాలు చేస్తున్నారు.ప్రచారం ఆఖరి దిశకి చేరుకున్న నేపథ్యంలో సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి మంగళవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మొత్తం సుడిగాలి పర్యటన చేశారు. ఈ పర్యటనలో రాజీవ్ గృహకల్ప కాలనీలో ఆటో ర్యాలీ ఏర్పాటు చేశారు ఆ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు. సీనియర్ నాయకులునిజాంపేట్ లో ఉన్న ప్రతి కాలనీ ప్రతి వీధి ప్రతి అపార్ట్మెంట్ ప్రతి ఇంటికి పర్యటన చేస్తూ మన కాంగ్రెస్ ఇచ్చే ఆరు హామీల గురించి వివరంగా తెలియజేసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.నిజాంపేట్ లో ఉన్న నియోజకవర్గ వాసులందరూ మన కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచి అత్యంత భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ పాలనని సాగనంపి ఇందిరమ్మ రాజ్యంతో న్యాయమైన పాలన లో అన్ని వర్గాల ప్రజలు జీవిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ,అభిమానులు ,టిడిపి సోదరులు కేఎస్ఆర్ సైన్యం భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధిలో యువకుల పాత్ర ఎంతో కీలకం



ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ : జగద్గిరిగుట్ట

రాష్ట్ర అభివృద్ధిలో యువ కుల పాత్ర ఎంతో కీలకమని కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నా రు. మంగళవారం ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద జరి గిన చేరికల కార్యక్రమంలో కైసర్ నగర్‌కు చెందిన మహిళా నాయకురాలు మామి, యువ నాయకులు జహంగీర్ ల ఆధ్వర్యంలో 50 మంది యువకులు ఆయన సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో యువకుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఈ అభివృద్ధిని ఇలాగే కొనసాగించేందుకు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మూడవ నెంబర్‌పై ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తనను భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజ యం అందించాలని కోరారు.బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో ఎండి ఇస్మాయిల్, సయ్యద్ మునావర్, సయ్యద్ అఫ్జోర్, ఇర్ఫాన్, సల్మాన్, అన్వర్, సుల్తాన్, యూసుఫ్, ఇమ్రాన్, కుద్దూస్ లు చేరిన వారిలో ఉన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

c m y k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
బుధవారం | నవంబర్ 29 2023 | www.navatelangana.com

ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించాలి

టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ముజీబ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవో యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ మజీదుల్లా హుస్సేని(ముజీబ్) ఆధ్వర్యంలో బుధవారం జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రాస్, జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎం.మధుసూదన్‌ని మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పాల్గొని ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం, మహిళా ఉద్యోగులకు ప్రత్యేక వసతి, భోజనం, తాగునీరు సదుపాయం సమకూర్చాలని కోరారు. డిసెంబర్ 1న స్పెషల్ క్యాజువల్ లీవ్ ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా విజ్ఞప్తిపై అధికారులు సాను కూలంగా స్పందించారు. జిల్లా సహాధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, సభ్యులు కురాడి శ్రీనివాస్, ముఖీం ఖురేషి పాల్గొన్నారు.

ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికలకు అధికారులు పూర్తి ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 100శాతం ఓటింగ్ జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఫోటోతో ఉన్న ఓటరు కార్డ్ లేదా ఎన్నికల సంఘం నిర్దేశించిన గుర్తింపు కార్డ్‌లో ఏదైనా ఒకదాన్ని పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఓటర్ ఎపిక్ కార్డు, ఆధార్‌కార్డు, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్డ్, బ్యాంక్ /పోస్టాఫీస్ (ఫోటోతో ఉన్నవి) పాస్‌బుక్‌లు, కార్మిక మంత్రిత్వశాఖ జారీ చేసిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, జాతీయ జనాభా రిజిస్ట్రార్ జారీ చేసిన స్మార్ట్ కార్డ్, భారత పాస్ పోర్ట్, ఫోటోతో ఉన్న పింఛన్ పత్రం, ఉద్యోగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం/ప్రభుత్వ సంస్థలు/పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఫోటో గుర్తింపు కార్డ్, వికలాంగుల గుర్తింపు కార్డ్, చట్ట సభల్లో సభ్యత్వాన్ని చూపే అధికారిక గుర్తింపు కార్డులలో ఏదో ఒక గుర్తింపు కార్డును పోలింగ్ స్టేషన్‌కు తీసుకెళ్లి ఓటు వేయాల్సి ఉంటుంది.



జిల్లాలోని ఓటర్లు ఇలా..

జిల్లాలోని మొత్తం ఓటర్లు 28,19,067 మంది ఉన్నారు. వీరిలో పురుషులు 14,59,629, స్త్రీలు 13,59,057 మంది, థర్డ్ జెండర్ 381 మంది ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా 841 లొకేషన్స్‌లో పోలింగ్ స్టేషన్స్ 2,439 ఏర్పాటు చేశారు. వీటిలో అర్బన్ పోలింగ్ స్టేషన్స్ 2,280, రూరల్ పోలింగ్ స్టేషన్స్ 159 ఉన్నాయి. జిల్లాలో నియోజకవర్గానికో రిటర్నింగ్ ఆఫీసర్‌ను నియమించారు. 16 విభాగాలకు విభాగానికు ప్రత్యేకంగా 22 మంది నోడల్ అధికారులను నియమించారు. 5 నియోజకవర్గాల బరిలో 126 మంది అభ్యర్థులు మంది అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు.

పోలింగ్ కేంద్రాలు ఇలా..

మహిళలు, వికలాంగులు, మోడల్ పోలింగ్, యూత్ పోలింగ్ కేంద్రాలకు ఏర్పాటు చేశారు. జిల్లాలో 2,439 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి నియోజక వర్గంలో 5 పోలింగ్ స్టేషన్ల చొప్పున 5 నియోజకవర్గాల్లో 25 మహిళా పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల్లో పూర్తిగా మహిళా అధికారులు, సిబ్బందే ఎన్నికల విధులు నిర్వహిస్తారు.నియోజకవర్గానికో పోలింగ్ కేంద్రం చొప్పున 5 నియోజవర్గాలకు గాను 5 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పోలింగ్ కేంద్రాల్లో పూర్తిగా వికలాంగులే ఎన్నికల విధులను నిర్వహిస్తారు. యువత కోసం ఒక్కో నియోజక వర్గంలో ఒక్కో పోలింగ్ కేంద్రాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. వాటిల్లో సైతం పూర్తిగా యువకులైన ఎన్నికల అధికారులు, సిబ్బందే పోలింగ్ విధులు నిర్వహిస్తారు. నియోజకవర్గాని 5 మోడల్ పోలింగ్ స్టేషన్ల చొప్పున 5 నియోజవర్గాలకు 25 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

స్పెషల్ పోలింగ్ కేంద్రాలు

మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మహిళా పోలింగ్ కేంద్రం నెంబర్ 49, 125, 350, 360, 459. వికలాంగుల పోలింగ్ కేంద్రం నెంబర్ 560, మోడల్ పోలింగ్ కేంద్రం నెంబర్ 67, 137, 260, 296, 435, యూత్ పోలింగ్ కేంద్రం నెంబర్ 222. మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మహిళా పోలింగ్ కేంద్రం నెంబర్ 07, 30, 143, 226, 269. వికలాంగుల పోలింగ్ కేంద్రం నెంబర్ 280, మోడల్ పోలింగ్ కేంద్రాలు 28, 55, 77, 235, 243. యూత్ పోలింగ్ కేంద్రం నెంబర్ 388. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో మహిళా పోలింగ్ కేంద్రం నెంబర్ 56, 182, 280, 310, 409. వికలాంగుల పోలింగ్ కేంద్రం నెంబర్ 515. మోడల్ పోలింగ్ కేంద్రం నెంబర్ 36, 144, 305, 398, 437. యూత్ పోలింగ్ కేంద్రం నెంబర్ 173. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో మహిళా మేనేజ్డ్ పోలింగ్ కేంద్రం నెంబర్ 14, 39, 70, 353, 358. వికలాంగుల పోలింగ్ కేంద్రం నెంబర్ 218, మోడల్ పోలింగ్ కేంద్రం నెంబర్ 13, 173, 271, 352, 407. యూత్ మేనేజ్డ్ పోలింగ్ కేంద్రం నెంబర్ 328. ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో మహిళా పోలింగ్ కేంద్రం నెంబర్ 40, 137, 193, 238, 361. వికలాంగుల పోలింగ్ కేంద్రం నెంబర్ 391, మోడల్ పోలింగ్ కేంద్రం నెంబర్ 68, 135, 234, 291, 362. యూత్ పోలింగ్ కేంద్రం నెంబర్ 210 ఏర్పాటు చేశారు.

అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు

జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఇప్పటికే మౌలిక వసతులు కల్పించారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అంగవైకల్యం, అందులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బ్రెయిలీ లిపిలో ఉన్న నమూనా బ్యాలెట్‌పై ఓటు వినియోగంపై అంధులు, ఓటు హక్కు కల్పించనున్నారు. వద్దులు, అందులకు ఇప్పటికే గుర్తించిన కేంద్రాల్లో వీల్ ఛైర్స్ ఏర్పాటు చేయనున్నారు.

బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు ఇలా

జిల్లా వ్యాప్తంగా 5 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 6422 బ్యాలెట్ యూనిట్లు, 3,050 కంట్రోల్ యూనిట్లు, 3,373 వీవీ ప్యాట్లు వినియోగిస్తున్నారు.

పోలింగ్ సిబ్బంది 12,510

జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,439 పోలింగ్ కేంద్రాలకు 12,510 మంది పోలింగ్ సిబ్బందిని నియమించారు. అందులో 2,880 మంది పీవోలు, 2,860 మంది ఏపీవోలు, 6,570 మంది ఓపీవోలు ఉన్నారు. మైక్రో అబ్జర్వర్ లు 200 మంది ఎన్నికల విధులను నిర్వహించడానికి సిద్ధం చేశారు.

హెూం ఓటింగ్ ఇలా..

జిల్లా వ్యాప్తంగా హెూం ఓటింగ్ కోసం 1007 మంది ఉన్నారు. 80 ఏండ్లు పైబడిన వారు 668 మంది, పీడబ్ల్యూడీ ఓటర్స్ 339 మంది ఉన్నారు.

పోస్టల్ బ్యాలెట్ల వివరాలు

ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివిధ కారణాలతో తమ ఓటును వినియోగించుకోలేని సిబ్బందికి ఓటు వేసే అవకాశం పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశారు. పోలింగ్ ఆఫీసర్స్, ఓపీఓలు, పోలింగ్ ఆఫీసర్‌లు, పోలీస్ సిబ్బంది, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకొనున్నారు. ఫెసిలిటేషన్ సెంటర్స్‌లో పోస్టల్ బ్యాలెట్‌ని వినియోగించుకుంటున్నారు. పోలీస్ సిబ్బంది కూడా ఇదే తరహాలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్లు 2018లో 3,154 ఉండగా, ఈ ఏడాది ఇప్పటి వరకు 6,368 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు.

అన్ని నియోజవర్గాల్లో వెబ్ క్యాస్టింగ్

జిల్లాలోని 5 నియోజకవర్గాలలో ఏర్పాటు చేసిన 2,439 పోలింగ్ స్టేషన్లలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్స్ లొకేషన్స్ 135 ఉన్నాయి. వీటి లింకును రిటర్నింగ్ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారి, కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయాలకు కు అనుసంధానం చేశారు. 369 రూట్స్ మ్యాప్ ఏర్పాటు చేశారు. ఎపిక్ కార్డ్స్ 3,72,758 కార్డ్స్ ఇప్పటి వరకు పంపిణీ చేశారు. ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ 90 శాతం పంపిణీ పూర్తయింది.

తనిఖీలు ఇలా..

ఇప్పటి వరకు అధికారులు, పోలీసులు జిల్లాలో తనిఖీలు చేపట్టగా.. ఇప్పటి వరకు జప్తు చేసిన (నగదు ,ఆభరణాలు, బంగారం మొత్తం విలువ) రూ.60,82,93,018 ఉంది. ఇందులో నగదు రూ.36,13,52,308, బంగారం, వెండి మిగతా ఇతరాత్ర విలువైన వస్తువులు రూ.24,69,40,710 స్వాధీనం చేసుకున్నారు. ఆబ్కారీ (ఎక్సైజ్) శాఖ ఆధ్వర్యంలో 2,29,214 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకుని 1,292 కేసులు నమోదు చేయగా, 598 మందిని అరెస్ట్ చేశారు. జిల్లాలో పోలీసులు, ఎఫ్ఎస్టీ బందాల తనిఖీల్లో స్వాధీనం చేసుకున్న నగదు, ఇతర వస్తువులను పరిశీలించి విడుదల చేసేందుకు జిల్లాస్థాయి గ్రీవెన్స్ కమిటీని ఏర్పాటు చేశారు.

మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్

కలెక్టరేట్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లోఉన్న జీ-36లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్‌సెల్(ఎంసీఎంసీ)రాష్ట్ర శాసనసభ ఎన్నికల సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ జిల్లాలోని ద్వారా ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాకు అందించేలా ఏర్పాట్లు చేశారు.

సీ-విజిల్ యాప్

సీ-విజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 430 కేసులు నమోదు కాగా వాటిని ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు పరిష్కరిస్తున్నారు.

టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 2050

జిల్లా వ్యాప్తంగా ప్రజలు, ఓటర్ల సౌకర్యార్థం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశారు. కలెక్టరేట్‌లో 24 గంటలు పని చేసే విధంగా ప్రత్యేకంగా ఈ నెంబర్‌ను ఏర్పాటు చేశారు. ఎన్నికల సమయంలో ప్రజల సౌకర్యార్థం ఏమైనా ఫిర్యాదులు ఉంటే ఈ టోల్ ఫ్రీ నెంబర్ ఫోన్ చేసేలా వెసులుబాటు కల్పించారు.

తొలి ఓటు అనుభూతి పొందాలి

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్



ఈ నెల 30వ తేదీన జరిగే పోలింగ్‌లో పాల్గొని తొలి ఓటు అనుభూతి పొందాలి. అన్ని దేశాల కంటే మన దేశంలోనే యువత ఎక్కువగా ఉన్నారు. రాజకీయ నిర్ణయాధికారం యువతదే. చైతన్యవంతులై వంద శాతం పోలింగ్ నమోదయ్యేలా చూడాలి. ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, పోలీస్ టీమ్స్ రానున్న 48 గంటల పరిధిలో ఇంకా టీమ్స్ అవసమైన మేరకు పెంచుతాం.

ప్రతి ఒక్కరు అభివృద్ధికే పట్టం కట్టాలి

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ఎన్నికల ప్రచారం చివరి ఘట్టానికి మంగళవారంతో చివరిఘట్టానికి చేరుకుంది. ఈ సందర్భంగా కేపీహెచ్‌బి డివి జన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తనయుడు సందీప్ రావు కెపిహెచ్‌బీ డివిజన్‌లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గత పది ఏండ్ల కాలంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ముందుకు సాగారు. ఈ నేపథ్యంలో యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు మాట్లాడుతూ 30వ తేదీ న జరుగు ఎన్నికల్లో ప్రతి ఒక్కరు అభివృద్ధికే పట్టం కట్టాలని కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉంటేనే శాంతి భద్రతలు కానీ రైతులు, పరిశ్రమలు కానీ సుభిక్షంగా ఉంటాయని దీనిని అం దరూ గమనించి ఆలోచించి ఓటు వేయాలని సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
బుధవారం | నవంబర్ 29, 2023 | www.navatelangana.com

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE-cum- ADDL. METRO-POLITAN MAGISTRATE, RANGAREDDY DIST. AT:: HAYATHNAGAR
O.S.No: 303 OF 2022

Between:-
Kum.Mente Sai Nandana
.....Plaintiff
And
Mr.S.Pravathamma & others
.....Defendants

To,
1.Mr.V.Srikanth, S/o.Shanthaiah Chary R/o.H.No.5-167/A, Chintal Street, Chandanagar Qutubullapur, R.R.Dt. 2.Mr.N.L.V.Ramakrishna, S/o.Venkateswarulu R/o.H.No.8-3-228/1280/131, Jawharnagar, Yousufguda, Hyderabad

Please take notice that the above named plaintiff has filed the above suit against you and others for declaration, possession and perpetual injunction in respect of the suit schedule property of plot No.343 in survey No.13 admeasuring 200 square yards situated at Suramaiahguda, Hayathnagar, R.R.Dt. The Hon'ble Court has ordered service of summons by way of paper publication against you. Therefore, you are hereby directed to appear before the afore said Hon'ble court on **11-12-2023 at 10.30 am** either personally or through an advocate after duly instruct, failing which the matter will be heard in your absence.

//BY ORDER OF THE COURT//
M.Nageswara Rao
Advocate
H.No.1-1-545/A,Flat No.102
1st Floor, Aditi Arcade
Gandhinagar, Hyderabad-020

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT: AT: HAYATHNAGAR.
IA No. 132 OF 2022
AND
O.S. No. 1007 OF 2022

Between:-
Kurmilla Radhika
...Plaintiff.
A N D
1. Basu Danavath & another
...Defendants.

NOTICE

To,
K. Venkatesh, S/o K. Ramulu, Aged: 45 yrs, Occ: Real estate Business,
R/o: Real estate office, Hayathnagar Main Road, Hayathnagar, R.R.Dist.

Please take notice that the plaintiff herein had filed the above suit for perpetual injunction in respect of the suit schedule of property against the defendants and the matter is posted to **04.12.2023** for appearance of defendant No.2.
Hence you are requested to appear before the above said Hon'ble court at 10.30 am on the said date either personally of through your authorized counsel for submitting your claim or otherwise the matter will be adjourned as per law.
Hence this notice.

(By order of the court)
(B.BIKSHAPATHI GOUD)
ADVOCATE
Ground loor, Satya Heights,
Vasthu colony, Sirinagar,
LB Nagar, Hyderabad - 500 074.
Cell No. 9440166767.

సూర్యనారాయణ జన్మదిన వేడుకల్లో అరికెపూడి పృథ్వీ



నవతెలంగాణ - కూకట్‌పల్లి

రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్, అధ్యక్షులు పురెందర్ రెడ్డి, కార్యదర్శి రామచంద్రరావుల ఆధ్వర్యంలో, కమిటీ సభ్యులు పి. సూర్యనారాయణ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా అరికెపూడి గాంధీ కుమారుడు పృథ్వీ, మాజీ కార్పొరేటర్ రంగారావు, పెద్ద భాస్కరరావు, చంద్రకాంత్, కార్తీక్ రావు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్, జి ప్రసాద్, మూర్తి, నాగేశ్వరరావు లక్ష్మీనారాయణ తదితరుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసినా సూర్యనారాణ,అనంతరం శాలువాతో సత్క రించి శుభాకాంక్షలు తెలిపిన అరికెపూడి పృథ్వీ, కమిటీ సభ్యులు కాలనీవాసులు పాల్గొని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాలనీవాసులకు ముఖ్య నాయకులకు అధ్యక్షులు జె పురేందర్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.

IN THE COURT OF HON'BLE PRL JUNIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MEDCHAL
OS No 598 of 2023

Between:-
Mrs. Paranandi Surya Kumari & others
.....Plaintiffs
AND
All Concerned
.....Defendants

To,
All concerned
Whereas the above plaintiffs have filed the above said suit for declaration as legal heirs of Late Sri Paranandi Sairam Prasad who has died on 9-9-2020, in respect of the Flat No.305, 3rd floor, with a built-up area of 765.0 Square feet (including common area) along with an undivided share of land admeasuring 22 Sq.yrds, equivalent to 18.39 Sq. Mts, out of total land of 593 Sq. Yards. On plot Nos. 8 and 9 Sy. Nos. 50 to 56 and 60, covered under Block No. 8, situated at Prasoona Nagar, Quthbullapur village, mandal and municipality, RR Dist., Sub-Dist. Quthbullapur and now it is Medchal-Malkajgiri District and bounded by **North**: Open to Sky, **South**: Corridor, **East**: Open to sky, **West**: Flat No. 306. The above said suit stands posted to 06/12/2023. If any person/s has any objection for granting such relief to my client may appear before the said Honourable Court at 10.30am either in person or through an Advocate, and put forth their objectios, if any failing which the matter will be decided as per law.

//BY ORDER OF THE HONOURABLE COURT//
Sd/-
B JAGADISH
Advocate
H.No.1-56, Hyder Nagar Colony
Manchirevula, Post-Manikonda
Hyderabad — 500 089,
Mobile No. 7013116613

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE- CUM- XIV ADDL, METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT. AT : HAYATHNAGAR.
I.A.No.589 of 2023
IN
O.S.No.578 of 2023

Between:-
BANGE RAVI KANTH
....Petitioners/Plaintiffs
AND
MOKA SATISH KUMAR & Another
.....Respondents/ Defendants

To:
Moka Satish Kumar S/o.M. Satya narayana, Aged about 45 years, Occupation: Employee
.....Respondent No.1
/Defendant No.1
Moka Gouthami Latha W/o.M. Satish Kumar. Aged about 43 years. Occupation: Household
.....Respondent No.2
/Defendant No.2
Both are resident of R/o.Flat No. 202. Gayathri Hills Apartments. Road No.4. Green Hills Colony, Saroornagar, Hyderabad, T.S-500 064.

Sir,
Whereas the above named Petitioner/ Plaintiff filed Suit for Specific Performance U/S-26 of Civil Procedure Code against you and Respondent/ Defendant No.2. The Notice in the above case was sent to your address and the same is returned and thus the court has ordered for paper publication in the above Case.
Please take notice that the above case is posted on **01-12-2023 at 10:30.A.M.** for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said court in person or by pleader on the date and time mentioned above to answer the same, failing which the case will be heard and disposed of ex-party.

(By Order of the Court)
L.R.KRISHNA KUMAR
Advocate
#18-1-101/3/117. Shiva Sai Nagar, Uppuguda, Hyderabad, Telangana-053, Cell: 9248444143

IN THE COURT OF THE HON'BLE IV ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-IV ADDL. METROPOLITAN MAGISTRATE, R.R.DISTRICT; AT L.B.NAGAR
IA.NO. 368 OF 2021
IN
OS NO.1739 OF 2021

BETWEEN:-
B. Lakshmi Reddy and others
...Plaintiffs/Petitioners
And
BeldeShashikanth and another
...Defendants/Respondents

To,
Smt. E. PoolaBai, W/o, E.Y.R.Dass, Aged about 71 years, Occ: Retired Employee R/o. Latith Nagar, Visakhapatnam.
...Defendant no.2/Respondent no.2

The above named plaintiffs/ Petitioners has filed the above suit for declaration of title and cancellation of sale deed and injunction along with I.A.No.368 of 2021 in respect of plot bearing plot No. 41 in Survey No.- 791 & 792 admeasuring 355 Sq. yards, Equivalent to 296.81 Sq. mtrs situated at Nadergul Village, Saroornagar Mandal, Ranga Reddy District under Nadergul village, Saroornagar Mandal, Ranga Reddy District under Grampanchayat. The above case is posted to **08.12.2023**. The above named person (Respondent no.2) is hereby directed to appear before the Hon'ble Court on the said day at 10.30 a.m, by person or through their pleader, failing which the matter will be decided on merits.

(BY ORDER OF THE COURT)
B.SRINIVASULU,
ASMA BEGUM
ASSOCIATES & ADVOCATES
Office at Flat No.211, Santhosh Plaza Apartments, Santhoshnagar X Roads, Hyderabad-59, Cell No.98490 97394.

IN THE COURT OF THE HON'BLE PRI SENIOR CIVIL JUDGE R.R.COURT AT : IBRAHIMPATAN
O.S.NO. 371 OF 2022
O.S.No.2905 of 2019 (Old)

BETWEEN:-
B.Srinivasa Rao
Rep.by his GPA Holder Nishankar Rao Ravi Kiran
.....Plaintiff
A N D
Pavuluri Sridevi and others
.....Defendants

NOTICE

To
1.G.Subhash, S/o.Late G.Gangaji, Occ: Retd Govt Servant, R/o.Flat no.540, Shiva Apartments, H.No.1-2-215/D, Domalguda, Hyderabad.
2.Engani Narsimha, S/o.Late E.Laxmaiah, Occ: Agriculture, R/o.Madanapally village, Shamshabad mandal, R.R.district.

That the plaintiffs filed the above O.S.NO.371 OF 2022 for declaration and perpetual Injunction against the defendants herein in respect of agriculture land admeasuring Ac.1-04 gts, in sy.no.75/E, situated at Gollur village, Maheshwaram mandal, R.R. District and bounded by **North**: land of Jangaiah, Presently Vinayaka Rao & my Homes **South**: land of Narsimha, **East** : Land of Chandraiah, Presently Vinayaka Rao & my homes **West** : Land of Yadaiah, Presently, Y.Vinodini & Prasada Rao. The Hon'ble Court was pleased to order the substitute services and posted the above O.S.NO.371 OF 2022 for appearance of the respondents/defendants on 05-12-2023.
Please take notice in the above O.S.NO.371 OF 2022 and appear personally or through an advocate on **05-12-2023 at 10:30 A.M** before above said court Prl Senior Civil Judge R.R.Court At : Ibrahimpatan, failing to appear on the above time and date you will be set expartee and the matter will be decided on basis of the documents available on records.

(By order of the court)
K.Sada Siva Reddy
J.Narender Reddy
Advocates,
Off : 17-1-386/SN/9,
S.N.Reddy Nagar,
Saidabad. Hyderabad.

PUBLIC NOTICE

Under instructions of my client, this public notice is issued to general public, Banks and Financial Institutions by M/s. Ramesh Saw Mills Private Limited, Plot No: 53,54,55 & 56 Phase I, IDA Cherlapalli. - TSIIC - IALA.Represented by its Directors, (1) Kotla Jaya Surya Prakash Reddy S/o. Late K. VijayaBhaskar Reddy and (2) Smt. KotlaLaxmi Reddy W/o. Late K. Ramesh Reddy, a Sale deed was executed on 27-07-2023 bearing Document no: 13432 of 2023 SRO UPPAL IN FAVOUR OF M/S Hi-Tech Hydraulic Engineers Partnership Firm Represented by J Roshi Reddy. Till date the sale consideration is due to the tune of Rs 4,00,00,000/-(Four Crores Rupees). As per your undertaking on Rs. 100/- India Non Judicial Bond Paper dated 12th October, 2023 we are going for legal process of Cancellation of Sale Deed and Refund of Rs 10 Cr (Ten Crores Rupees) as Mentioned in reply notice by M/S Hi-Tech Hydraulic Engineers Dated 14/11/2023 through its Counsel V.B.SUBRAHMANYAM ADVOCATE.

M. Shiiva Kumar
Naseeruddin Ahmed .Md
Advocates
Off at: # 1-8-161/7,
PrenderghastRoad,Paradise,
Secunderabad - 500 003.
Mobile : 8341 870 918, 988 540 9686.
Mail: shiivakumarm@gmail.com
panindialegalservices@gmail.com

IN THE COURT OF THE HON'BLE 1 ADDL. DISTRICT JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT AT::MALKAJGIRI
GW O.P.No. 94 OF 2023

BETWEEN:-
Eluru @ Pulukuru Anusha & others
.....Petitioners
AND
All concerned
.....Respondent/s

To,
All Concerned.

You arc hereby informed that the Petitioners in the above GW O.P., filed in the above said Hon'ble Court seeking for the relief of appointing the Petitioner No.1 as a guardian for the minor Petitioner No.2&3 and permit to to sell away the 2/3rd share of the minor sons of the Petitioner No.1 i.e., Petitioner No.2&3 viz., 1) Pulukuru Abhinav Sai & 2) Pulukuru Aaditya Sai in the 'petition schedule property' i.e., house bearing No. 20-220/1 (old No.20- 35/12) admeasuring 267 Sq. yards or 223.21 Sq. Mts., with a plinth area of 1420 Sq.Fts., constructed in Sy.No.274, situated at Bank Colony, Venkatapuram, Alwal Municipality, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District, bounded by; **North**: H.No.20-35/13; **South**: H.No.20-35/6; **East**: 30 Ft. Wide Road; & **West**: H.No.20-35/17 and to deposit the share of the the minor Petitioner No.2&3 in any nationalised bank permitting to withdraw the reasonable amount by the petitioner No.1 for the maintenance of the minor Petitioner No.2&3 out of the said amount of the minor Petitioner No.2&3 by appointing the petitioner No.1 as the guardian of her minor children i.e., Petitioner No.2&3 and the same is stood posted to 08.12.2023. If any person(s) had any objection to it, he/they may approach the above said Hon'ble Court by 10.30 a.m., on **08.12.2023** either in person or through their counsel duly instructed. Otherwise, the matter will be decided exparte.

By order of the Court

(GAJJALA VENKATA REDDY)
ADVOCATE
Chamber of Lawyers' Collective
Plot No. 80/B, H.No.11-13-177/1,
Road No.3, Green Hills Colony,
Kothapet, Hyd-35

LOST OF DOCUMENT

I Ch Srinivasa Rao **S/o.Ch.Naga Bhushanam** would like to inform the General Public that I have Lost /Misplaced my original sale Deed Document No.4126/2006 Sub Register, Chikkadapally of my flat 301/A Maheswari Heights, Zamisthanpur, Hyderabad-20,. If any one find kindly contact me at **9866546067, 9949644409**

PUBLIC NOTICE

The public is here by informed that **SYED KHALEEL S/O HASHMI SYED MAHBOOB**, haslost the property documents on 26-11-2023 at 3.30 pm while travelling from Sri Ram Nagar to Borabanda, whereas, the lost document whose schedule of property shows that Open Plot bearing No.42/Northen part in Survey Nos.155/E, admeasuring 100 Sq. Yards or 83.61 Square Meters Situated at INDRESHAM VILLAGE, PatancheruMandal, Sanga Reddy Dist,Telangana State. The Registered Sale Deed Document No.2386/2019, Dated:19/01/2019, Registered at S.R.O. Sanga Reddy which was purchased from its absolute owner M. SASI KUMAR . If anybody find such document, they are requested by our clientSYED KHALEEL S/O HASHMI SYED MAHBOOB, to return it to the below address and shall be rewarded with Good and Handsome money.

sd-
M.S LEGAL ASSOCIATES
ADVOCATE
MOHAMMED RAHMAN
Flat No: 20 Soni
Commercial Complex
Kukatpally Hyderabad -500072
mobile no : 9963278477

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS, AT HYDERABAD
O.S. No. 5470 of 2023

Between:-
1.Smt. Dyta Sarada W/o Late D.V.V.Dattu,
Age: 61years, Occ: House wife,
2. Dyta Krishna Mohan S/o Late D.V.V.Dattu, Age: 39years, Occ: Private employee,
3. Dyta Srikanth S/o Late D.V.V.Dattu,
Age: 36years, Occ: Private employee, (presently residing in USA)
All are R/o H.No.A-502, Jalvayu Towers,
Lower Tank Band, Elchiguda, Secunderabad, Gandhi Nagar, Hyderabad.
...Plaintiffs
AND
1. The Tahsildar, Musheerabad Mandal, Hyderabad
2. To whom so ever it may concern.
...Defendants

N O T I C E

To
whom so ever it may concern
...(Defendant No.2)

Whereas the above mentioned plaintiffs have filed the OS vide No. 5470 of 2023 for declaration of the plaintiffs as the legal heirs of Late D.V.V.Dattu (Dyta Venkata Viswanath Dattu) on the file of the court of Hon'ble X Junior Civil Judge, City Civil Courts, Hyderabad. Therefore the Hon'ble court was pleased to issue notice through paper publication to whom so ever it may concern.
Please take notice that the above said case is posted for appearance on **06-12-2023**, on that day you should appear either through an advocate or in person before the Hon'ble court at 10.30 A.M. without fail. If fail to appear before the Hon'ble court on the above said day the case will be decided as exparate.

// By Order //
RAVULAPATI SREENIVASARAO,
M.KALAVATHI, T.GUNDAPPA,
ADVOCATE
Flat No.404, Sai Sarada Enclave,
Road No.12, Banjara Hills,
HYDERABAD — 500 034
Phone Nos. 98482 13715
E-Mail-ravulapati61@gmail.com



విజ్ఞులైన ఎల్.బి. నగర్ నియోజకవర్గ ప్రజానీకానికీ విన్నపం.
మీరు ఓటు వేసే ఆ క్షణం మనసా ! వాచా!! కర్మణా!!! ఆలోచించండి...



శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు
ఎమ్మెల్యే ఎల్.బి.నగర్ నియోజకవర్గం

ఎల్బీనగర్‌లో అభివృద్ధి జరిగిందా ? లేదా ? గతంలో జరిగిన అభివృద్ధి ఎంత ?
ఇప్పుడు జరిగిన అభివృద్ధి ఎంత ? భవిష్యత్తులో జరగబోయే అభివృద్ధి ఎంత ?

ఎల్బీనగర్ నియోజకవర్గంలో గత 5 ఏండ్లలో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, ఫ్లై ఓవర్లు, మౌలిక వసతులలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయి. మౌలిక వసతులు సమస్యను అధిగమించాం. 2014 ముందు ఇండ్లలో ఇన్వర్టర్లు ఉండేవి. సి.ఎం. కేసిఆర్ గారి ముందు చూపు వల్ల నేడు ఇన్వర్టర్ల బాధ తెలంగాణ ప్రజలకు తప్పింది.

అయితే భవిష్యత్తులో పెరిగే జనాభాకనుగుణంగా, ఈతరం, రాబోయే తరం కోసం చేయాల్సిన పనులు ఇంకా ఉన్నాయి. అవి...

ఎల్బీనగర్‌లోని అన్ని కాలనీలలో మౌలిక సదుపాయాలు మరిన్ని కల్పించాలి. వీటితో పాటు వాటర్, డ్రైనేజీ, రోడ్లు, వీధిదీపాలు, కమ్యునిటీ హాళ్లు, ప్లే గ్రౌండ్స్ ఇంకా నిర్మించాలి. ఎల్బీనగర్‌కు ముఖ్యంగా ట్రాఫిక్ రద్దీ తగ్గింపునకు ఫ్లైఓవర్ల నిర్మాణం, చెరువులలో కాలుష్య నివారణ, బడుల్లో మరిన్ని వసతులు, కాలనీలలో బస్తీ దవాఖానాలు, యు.పి.హెచ్.సి.లు ఏర్పాటు చేయాలి.

-: ట్రాఫిక్ :- రాబోయే రోజుల్లో ఎల్బీనగర్‌కు పెను సవాల్ విసిరేది ట్రాఫిక్ సమస్య. ఇది చాలా తీవ్రమైంది. దీనిని పరిష్కరించకపోతే తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతాయి. దీనిని అధిగమించాలంటే అడపా, దడపా కాకుండా ఇప్పటినుంచే సమగ్రమైన ప్రణాళిక రూపొందించుకోవాలి.

ఎల్బీనగర్‌లో అత్యంత ట్రాఫిక్ ఇబ్బందులున్న ప్రాంతాలివి... ✦ రైతుబజార్ - వనస్థలిపురం డివిజన్ ✦ బిఎన్ రెడ్డి నగర్ సర్కిల్ - వనస్థలిపురం డివిజన్ ✦ తెలంగాణ చౌరస్తా - హస్తినాపురం డివిజన్ ✦ సరూర్ నగర్ పోస్టాఫీస్, సరూర్‌నగర్ డివిజన్ / లింగోజిగూడ ✦ గాంధీబొమ్మ - సరూర్‌నగర్ ✦ ఓమ్నీ హాస్పిటల్ దాటాక కొత్తపేట గ్రామం వెళ్లేదారిలో విపరీతమైన ట్రాఫిక్ ✦ ఆనంద్ నగర్ చౌరస్తా - నాగోల్ డివిజన్ ✦ కామినేని హాస్పిటల్ నుంచి మన్సూరాబాద్ వెళ్లే దారిలో విఠల్ రెడ్డి ఇంటిముందు టీ షేప్‌లో విపరీతమైన ట్రాఫిక్ సమస్య ✦ చంపాపేట్ గ్రామంలో రిజిస్ట్రేషన్ ఆఫీస్ జంక్షన్లో విపరీతమైన ట్రాఫిక్.

ఫ్లై ఓవర్లు అవసరం ఉన్న ప్రాంతాలు... ✦ ఆనంద్‌నగర్ జంక్షన్‌లో ఫ్లై ఓవర్ ✦ హస్తినాపురం జిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ దాటిన తర్వాత సాగర్ కాంప్లెక్స్ వరకు ఫ్లైఓవర్ ✦ డి మార్ట్, చంపాపేట్ నుంచి బాంటియా ఫర్నిచర్ షాప్ వరకు, బైరామల్ గూడ. ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు ఈ నిర్ణయాలు తీసుకోవాలి. అయితే ఇవి వారం, పది రోజుల్లో జరగవు. ఈ ఫ్లై ఓవర్లు ఆలోచన చేస్తే అది కట్టి, దాని ఫలం ప్రజలకు అందించాలంటే కనీసం 5 నుంచి 7 సంవత్సరాలు పడుతుంది. ప్రస్తుతం 2023లో మనం ఉన్నాం. ఆలోచన చేసి పెట్టాం, ఆచరణలోకి రావడానికి 2030 అవుతుంది.

లైవ్ సెప్టిక్ ట్యాంకులు మన చెరువులు... చేయాలి చెరువుల సుందరీకరణ ✦ బైరామల్ గూడ బండ్ ఏర్పాటు చేశాం, ✦ సరూర్‌నగర్ చెరువు బండ్ నిర్మాణం జరుగుతుంది, ✦ మన్సూరాబాద్ పెద్ద చెరువును బాగా డెవలప్ చేశాం. కానీ వీటిని మరింత బాగు చేసే ముందు, వీటిలోకి వచ్చే డ్రైనేజీ నీటిని మూసీలోకి మళ్లించాలి. ఇందులో వర్షపు నీరు మాత్రమే వచ్చేలా ప్లాన్ చేయాలి. ఇది చేయడానికి కనీసం 3-5 సంవత్సరాలు పడుతుంది. చెరువులలో నీటిని శుద్ధి చేయడానికి సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్.టీ.పి) పెట్టాలి, అప్పుడు చెరువుల్లోని నీరు శుద్ధి అవుతుంది. అప్పుడుగానీ మన చెరువుల దుస్థితి మారదు.

ఈతరానికి, రాబోయే తరానికి ఈ చర్యలు చాలా అవసరం. అలా నీటిని శుద్ధి చేసి, సుందరీకరణ చేయాల్సిన చెరువులు ఇవి.

✦ సరూర్‌నగర్ చెరువు ✦ మన్సూరాబాద్ పెద్ద చెరువు ✦ మన్సూరాబాద్ చిన్న చెరువు ✦ నాగోల్ చెరువు ✦ బండ్లగూడ చెరువు ✦ కుమ్మరికుంట చెరువు ✦ హయత్‌నగర్ చెరువు ✦ బాతుల చెరువు ✦ ఫతుల్లాగూడ చెరువు. ✦ లక్ష్మీ భవాని నగర్ కాలనీ (హత్తిగూడ) చెరువు. ✦ బైరామల్‌గూడ చెరువు.వీటిల్లోకి మురుగు నీరు రాకుండా చర్యలు తీసుకోవాలి, వీటిలో సీవరేజ్ ప్లాంట్లు పెట్టాలి. వీటికి కనీసం 1000 కోట్ల రూపాయల వ్యయం అవుతుందని అంచనా.

-: స్కూల్స్ :- పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు పెంచాలి. అదనపు తరగతులు, మరుగుదొడ్లు, మంచినీటి సదుపాయాలు కల్పించాలి, టాయిలెట్ల నిర్వహణకు ఒక వ్యవస్థ ఏర్పాటు చేయాలి.

-: వైద్యం :- ఎల్బీనగర్‌లో బస్తీ దవాఖానాలు ఇంకో ఐదారు ఏర్పాటు చేయాలి. యు.పి.హెచ్.సిలు 2 ప్రాంతల్లో పెట్టాలి. ఆ ప్రాంతాలు...

1. బంజారాబస్తీ దగ్గర - బంజారాబస్తీ, అంబేద్కర్ నగర్, రంగనాయకులు గుట్ట, సుధీర్ కాలనీ, హయత్ నగర్ పాతగ్రామ హరిజన బస్తీవారికి ఉపయోగం ఉంటుంది.
2. ఫతుల్లాగూడలో, దవాఖానా కోసం స్థలం ఇప్పటికే గుర్తించాం, దీనివల్ల ఫతుల్లాగూడ గ్రామం, సర్వే నెంబర్ 58, చుట్టుప్రక్కల పేదలకు ఉపయోగం ఉంటుంది.

సీనియర్ సిటిజన్ భవన నిర్మాణం ఎల్బీనగర్ నియోజకవర్గ సీనియర్ సిటిజన్ల కోసం హయత్‌నగర్‌లో సీనియర్ సిటిజన్ భవన్ కట్టిస్తాం.

కాలుష్య రహిత ఎల్బీనగర్ హరితహారం ద్వారా ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణలో పచ్చదనాన్ని గణనీయంగా పెంచి, కాలుష్యాన్ని తగ్గించారు.
ఇదే స్ఫూర్తితో ఎల్బీనగర్‌ను వచ్చే ఐదేళ్లలో కాలుష్యరహితంగా చేయాలన్నదే సంకల్పం కావాలి.
ఎల్బీనగర్‌లో ప్రజల అవస్థలు తగ్గించడానికి, మౌలిక వసతులు కల్పించడానికి ఇవి చేయాలి.
మరి వివిధ పార్టీల నుంచి పోటీచేస్తున్న ప్రస్తుత ఎల్.బి.నగర్ అభ్యర్థులకు ఈ సమస్యలపై అవగాహన ఉందా ? వీటిమీద ఆలోచన చేయగలరా ? పరిష్కారం సూచించగలరా ?



భవాని ప్రవీణ్
మాజీ కార్పోరేటర్ గడ్డి అన్నారం డివిజన్

కాబట్టి ఎల్బీనగర్ ప్రజలారా ...అవగాహన లేనివారికి, అనుభవం లేనివారికి అధికారం ఇద్దామా ? ఆగం అవుదామా ?

విజన్ ఉండి, అనుభవం కలిగి, అమలు చేసే చిత్తశుద్ధి ఉన్న నాయకున్ని ఎన్నుకుని, అభివృద్ధి అవుదామా ?
మీరే ఆలోచించండి, నిర్ణయం తీసుకోండి, మీ అమూల్యమైన ఓటును సరైన అభ్యర్థికి వేయండి.

పైన చెప్పిన విషయాలన్నింటి మీద సంపూర్ణమైన విషయ పరిజ్ఞానము మరియు విజ్ఞత కలిగిన మన శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారి వల్లనే సాధ్యం అని ఎల్.బి. నగర్ ఓటర్లతో పాటు నేను కూడా నమ్ముతున్నాను. కాబట్టి ఈ విషయాలన్నింటినీ పరిగణలోనికి తీసుకొని శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించగలరు. జై తెలంగాణ ....

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
బుధవారం | నవంబర్ 29, 2023 | www.navatelangana.com

సున్నిత హాస్యంకు మారు పేరు రేలంగి

నవతెలంగాణ-కల్చరల్

అసభ్యత లేని సున్నిత హాస్యానికి మారు పేరు రేలంగి వెంకట్రామయ్య అని ప్రముఖ సినీ దర్శకుడు రేలంగి నరసింహా రావు అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా దీక్షితులు కళా వేదికపై రేలంగి ఆర్ట్స్ అకాడమీ నిర్వహణలో అలనాటి నటుడు రేలంగి వెంకట్రామయ్య సంస్మరణలో ఆయన కుటుంబ సభ్యులు మనవరాళ్లు అల్లుళ్ళుకు సత్కార కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా రేలంగి నరసింహారావు పాల్గొని వారిని సత్కరించి మాటా డారు. రేలంగి నడక మాట తీరు సహజ సిద్ధమనీ సినీ మాలలో కృత్రిమం లేకుండా నటించే వారనీ వివరించారు. తిరుమల గ్రూప్ అధినేత చంద్ర శేఖర్ అధ్యక్షత వహించిన సభకు వంశీ రామ రాజు స్వాగతం పలుకుతూ రేలంగి జయంతి ఎన్నో ఏండ్లుగా జరుపుతు న్నామని తెలిపారు. వేదికపై జర్నలిస్ట్ శంకర నారా యణ, హేమ సుందర్ ,నిర్మాత రామ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల సిబ్బంది మూడో విడత ర్యాండమైజేషన్ పూర్తి

ప్రక్రియను పర్యవేక్షించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎస్.కె.జైన్, పూర్వాగార్గ్, అమన్ మిట్టల్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-సిటీబ్యూరో



జిల్లాకు ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ సిబ్బంది మూడో విడత ర్యాండమైజే షన్ ప్రక్రియను చేపట్టారు. ఈ మేరకు మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎస్.కె. జైన్, పూర్వాగార్గ్, అమన్ మిట్టల్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ ఆధ్వర్యంలో ఎన్నికల సిబ్బంది ర్యాండ మైజేషన్ ప్రక్రియను చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మేడ్చల్‌కు 584, మల్కాజిగిరి, 429, కుత్బుల్లాపూర్, 590, కూకట్‌పల్లి 418, ఉప్పల్ 418 బందాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మొత్తం 2,439 పోలింగ్ కేంద్రాలకు 12,510 మందిని మూడో విడత ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేసినట్టు తెలిపారు. అందులో 2,880 మంది పీవోలు, 2860 మంది ఏపీవో లు, 6570 మంది ఓపీవోలు ఉన్నారని తెలిపారు. ప్రతి టీంలో ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్, ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్, ఇద్దరు అదర్ పోలింగ్ ఆఫీసర్లు ఉంటారన్నారు. రిజర్వ్ టీమ్‌లకు శిక్షణ ఇచ్చి, హోమ్ ఓటింగ్‌కు ఉపయోగించనున్నట్టు తెలిపారు. అనంతరం జిల్లా మైక్రో అబ్జర్వర్ల ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టి.. అవసరమైన 200 మంది మైక్రో అబ్జర్వర్ల ఎంపిక పూర్తి చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులతో పాటు ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శాసనసభ ఎన్నికల నేపథ్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖల అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయంతో తమకు కేటాయించిన విధులను బాధ్యతా యుతంగా నిర్వహించాలని ఈ విషయంలో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తప్పవని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మంది రంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, నోడల్ అధికారులతో మీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ఈ నెల 28 సాయంత్రం 5 గంటల నుంచి, 30వ రోజు పోలింగ్ పూర్తి అయ్యే వరకు, 48 గంటలు జిల్లాలో పకడ్బందీ గా 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిల్లా ప్రజలు సహకరించాలని కోరారు .144 సెక్షన్ అమలులో ఎలాంటి సభలు, సమావేశాలు నిర్వహించరాదు, గుంపులు గుంపులుగా ప్రజలు ఉండకూడదు , 5 గురు వ్యక్తుల కంటే మించి ఉండరాదని, డోర్ టు డోర్ ప్రచారం చేయరాదని తెలిపారు. పోలింగ్ రోజు పోలింగ్ సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, మాక్‌పోల్ ఉదయం 5.30కి నిర్వహించాలని, పోలింగ్ సజావుగా జరిగే విధంగా విధులు నిర్వహించాలని, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలని, జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పోలింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ కు ఈ.వి.ఎం. యంత్రాల తరలింపు కోసం అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలన్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలోని సెక్టార్ అధికారితో సమన్వయంతో ఉండాలని తెలిపారు. పోలింగ్ రోజున ప్రతి 2 గంటలకు పోలింగ్ శాతంపై ఎన్నికల అది కారులకు సమాచారం అందించాలని, పోలింగ్ ప్రక్రియ పై ఎప్పటికప్పుడు ఎన్నికల అధికా రులకు సమాచారం అందించాలని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియ మావళి పకడ్బందీగా అమలు చేసేందుకు అధికారుల సమన్వయంతో పనిచేయడం జరుగుతుందని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పోలింగ్ అనంతరం ఈవిఎం యంత్రాల తరలింపుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు.

మేరీ కోమ్‌కు 'సంకల్ప్ కిరణ్ పురస్కారం'



నవతెలంగాణ-సిటీబ్యూరో

'సంకల్ప్ దివాస్-2023'లో భాగంగా హైదరాబాద్‌లోని సంప్రదాయ వేదిక, శిల్పా రామంలో జరిగిన ఓ కార్యక్రమంలో భారతీయ ఒలింపిక్ బాక్సర్, రాజకీయ నాయకురాలు, మాజీ పార్లమెంటు సభ్యురాలు, రాజ్యసభ సభ్యురాలు, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత మేరీ కోమ్ 'సంకల్ప్ కిరణ్ పురస్కార్'ను అందుకున్నారు. దేశంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆతిథ్య సంస్థల్లో ఒకటైన సుచిర్ ఇండియా సీఎస్ఆర్ విభాగమైన సుచిర్ ఇండియా ఫౌండేషన్ ఏర్పాటు చేసిన 'సంకల్ప్ కిరణ్ పురస్కార్' అవార్డు ఏర్పాటు చేశారు. మానవతావాది, ప్రముఖ వ్యాపార వేత్త లయన్ డాక్టర్ వై.కిరణ్ జన్మదినం సందర్భంగా 'సంకల్ప్ దివస్' ప్రతి ఏడాది నవంబర్ 28వ తేదీన జరుపుకుంటారు. ఈ ఏడాది సంప్రదాయ వేదిక, శిల్పారామంలో అద్భుతంగా నిర్వహిం చారు. ఈ అవార్డును మేరీ కోమ్‌కు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్ అందజేశారు. ఈ సంద ర్భంగా లయన్ డాక్టర్ వై.కిరణ్ వారితో కలిసి పలు అవార్డులను అందజేశారు. పురస్కారం అందుకోవడం పట్ల మేరీకోమ్ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ "సంకల్ప్ కిరణ్ పురస్కారానికి ఎంపికైనం దుకు చాలా సంతోషంగా ఉంది. డాక్టర్ వై.కిరణ్ తన పుట్టినరోజును జరుపుకోవడానికి ఒక ప్రత్యేకమైన రోజుగా ఏర్పాటు చేసుకోవడం, స్పెషల్ పిల్లలతో తన పుట్టినరోజున గడిపిన తీరు చాలా ఆనందంగా ఉంది. ఈ దేశాన్ని ప్రపంచాన్ని మార్చడానికి, ఇవ్వడాన్ని విశ్వసించే ఇలాంటి వ్యక్తులు భారతదేశానికి చాలా మంది అవసరం. ఈ సన్మానాన్ని స్వీకరించడానికి, అందరితో కలిసి వేడుకను జరుపుకోవడానికి నాకు సంతోషంగా ఉంది" అని తెలిపారు. సుచిర్‌ఇండియా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ లయన్ డా.వై.కిరణ్ మాట్లాడుతూ "సంతోషం అనేది మీరు పోగుచేసుకున్నప్పుడు కాదు, దాన్ని ప్రపంచంతో పంచుకున్నప్పుడు ఉంటుంది. ప్రతి సామర్థ్యం ఉన్న వ్యక్తి సమాజానికి ఏదైనా తిరిగి ఇవ్వాలని నేను నమ్ముతున్నాను. ఆ విధంగా మనం మన కోసం, మన భవిష్యత్ తరాలకు అందమైన రేపటిని నిర్మించుకుంటాం. మనలో చాలా మంది సమాజ అభ్యున్నతి కోసం కష్టపడుతున్నారు. వారి గొప్ప పనిని గుర్తించి వారిని ప్రోత్సహించే ప్రయత్నం ఈ సంకల్ప్ అవార్డులు. ఈ సంవత్సరం కూడా మేరీ కోమ్ లాంటి గొప్ప వ్యక్తిని మేం ఈ "సంకల్ప్ కిరణ్ పురస్కారంతో సత్కరించటం చాలా సంతోషం గా ఉంది" అని తెలిపారు.

నటి సూర్యకాంతం విగ్రహం ప్రతిష్టించాలి

జస్టిస్ రామలింగేశ్వర రావు

నవతెలంగాణ-కల్చరల్

ప్రుఖులైన సినీ రాజకీయ పురుషులకు వారి మరణం అనంతరం విగ్రహాలు పెడతం సాధార ణమని నటనా పటిమతో తన పేరును సుస్థిరం చేసుకున్న సూర్యకాంతం విగ్రహ ప్రతిష్ట జరగాలని ఉన్నత న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఏ.రామలింగేశ్వర రావు కోరారు. ఆమె జన్మస్థలం కాకినాడలో విగ్రహం పెడితే ముందు తరాల వారికి సూర్యకాంతం తమ ప్రాంతానికి చెందిన ప్రముఖులు అని తెలుస్తుందన్నారు. రవీంద్ర భారతి సమావేశ మందిరంలో భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో యువ కళా వాహిని నిర్వహణలో విఖ్యాత నటి సూర్యకాంతం శత జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రముఖ నటి అన్నపూర్ణ ను సూర్యకాంతం స్మారక పురస్కారంతో సత్కరించి జస్టిస్ రామలింగేశ్వర రావు మాట్లాడారు. అధ్యక్షత వహించిన కళా పోషకుడు సారిపల్లి కొండలరావు మాట్లాడుతూ జమున భానుమతి సావిత్రి వంటి కథానాయికలు ఎందరో వుండొచ్చు కానీ సూర్య కాంతం సాటి నటి ఆమె నని కొనియడారు. సాంస్కృతిక శాఖ సంచాల కుడు డాక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ సూర్యకాంతం వొక తరానికి చెందిన నటి ఐనా నేటికీ ఆమె పేరు పిల్లలకు పెట్టేందుకు జంకు తారనీ అత్త పాత్ర ఆమెకు కొట్టిన పిండి అన్నారు వేదిక పై రచయిత్రులు డాక్టర్ కె.వీ.కృష్ణ కుమా రి, వాసవ దత్త రమణ, మాధురి దర్శకుడు శివ నాగేశ్వరరావు జర్నలిస్ట్ రామా రావు పాల్గొన్న సభకు సంస్థ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ స్వాగతం పలికారు.

వయోధిక గాయకులకు సంగీత సుధా నిధి బిరుదు ప్రదానం

నవతెలంగాణ-కల్చరల్



ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా వై.ఎస్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్,సీనియర్ సిటిజన్స్ సర్వీస్ ట్రస్ట్ నిర్వహణ లో జరిగిన వాయోధికుల సంగీత పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం ట్రస్ట్ కార్యా లయంలో జరిగింది. ట్రస్ట్ నిర్వహకులు యడవల్లి శ్రీ రామచంద్ర మూర్తి మాట్లాడుతూ వృద్ధులు తమ వయస్సు తో సంబంధం లేకుండా యువత కు సరివుజ్జీ గా స్పష్టత మాధుర్య సహితంగా పాటలు ఆలపించారని తెలిపారు. వయస్సు పై బడిన దని నచ్చిన కళలో నిరంతరం అభ్యసన వలన వారు దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించడానికి అవకాశం వుందనీ వివరించారు. సాహితీ వేత్త వెంకట సుబ్రహ్మణ్యం, సామాజిక వేత్త శేష గిరిరావు తదితరులు పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన సీహెచ్.వీ.సుబ్బారావు(లలిత సంగీతం) సోమయా జులు(జాన పద సంగీతం)సీతా మహా లక్ష్మి(భక్తి సంగీతం)రవీంద్ర బాబు(దేశభక్తి గీతాలు) లను సంగీత సుధా నిధి బిరుదు లతో సత్కరించారు

'సామాజిక విముక్తి ప్రధాత ఫూలే'

ఎన్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వైద్య ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-హైదరాబాద్



జ్యోతీరావ్ ఫూలే వర్ధంతి సందర్భంగా పంజాగుట్టలో ఎన్సీపీ రాష్ట్ర అధికారప్రతినిధి వైద్య ప్రవీణ్ కుమార్ ఫూలేకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనులులో వెలుగులు నింపిన మహాత్ముడు ఫూలే అని అన్నారు. 1873లో, జ్యోతిబా ఫూలే సత్య శోధక్ సమాజ్‌ని స్థాపించి.సత్య శోధక్ సమాజ్ ఉద్దేశ్యం కుల వివక్ష నుండి సమాజాన్ని కలుషితం చేయడం, బ్రాహ్మణులు కలిగించే కళంకాల నుండి అణగారిన అట్టడుగు కులాల ప్రజలను విముక్తి చేయడం మొదలు పెట్టారు. జ్యోతిరావు ఫూలే మహిళలకు విద్యా అవసరం అని అది నా ఇంటిలోనే ప్రారంభిం చాలని సంకల్పించుకొని తన సతీమణితోనే మొదలు పెట్టారు. తరవాత దేశంలో నే మహిళలకు మొదటి పాఠశాల ప్రారంభించారు. ఆనాధ పిల్లలకు ఆశ్రమంలు ఏర్పాటు చేశారు. వితంతు మహిళలలో వున్నా కొన్ని వింత పద్ధతుల నుంచి విముక్తి జేశారు. బడుగు బలహీన వర్గాలలో విద్యా జ్యోతులు వెలిగించి బహుజనల అభివృద్ధికి బాటలు వేశారు. సమాజంలోని ప్రతి అన్యాయం పై తిరుగుబాటు చేశారు. బహుజనలను హింసిస్తున్న అగ్రవర్ణ బ్రహ్మణుల పై ఎదురు దాడి చేశారు. తన పోరాటానికి కొంత మంది బ్రాహ్మణలు కూడా మద్దతుగా నిలిచారు. ఫూలే మహాత్మ అయ్యారు అంట్టే ఆయన జీవితం సమాజం కోసం అంకితం అయ్యారుని ఈ సందర్భంగా గుర్తు జేశారు. ఈ కార్యక్రమంలో రవి కుమార్ కందుకూరి , దొంతుల రంజిత్, ఐలపురం రాజ కుమార్, జాకీర్ హుసేన్ , రవి కుమార్, విజయ్, సాయి , సత్తూరి రాము